ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం


వార్త
శనివారం 22, మార్చి 2025 16 పేజీలు



## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాన్ని అధిరోహించాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి

6వ పేజీలో...



# ఉగాది కానుక

## ఆడబిడ్డలకు "సన్న"బియ్యం

నెరవేరనున్న దశాబ్దాల కళ
అమాంతం పెరగనున్న ప్రభుత్వ మైలేజ్
ఆచరణ సాధ్యమేనా .. ప్రభుత్వం ముందు అనేక సవాళ్ళు
ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా అమలు చేస్తే ప్రతిష్టత... లేదంటే అప్రతిష్ట
ఇప్పటికే చౌకదుకాణాలలో నిల్వ ఉన్న దొడ్డు బియ్యం సంగతేంటి ?
సంవత్సరానికి రూ.20కోట్ల టన్నుల సన్నబియ్యం సేకరణ సాధ్యమేనా ?
పౌరసరఫరాల గోడౌన్‌లలో పేరుకుపోయిన దొడ్డు బియ్యం నిల్వల పరిస్థితి ఏంటి ?
ప్రజాందోళనలకు నిలయంగా మారనున్న చౌకదుకాణాలు
ఆందోళనలో డీలర్లు

**భద్రాద్రికొత్తగూడెం ప్రతినిధి, ప్రభాతవార్త :** తెలంగాణ ర్త్రాష ప్రభుత్వం ప్రతి పేదవాడికి తినడానికి ఉపయోగపడే విధంగా సన్నబియ్యాన్ని రేషన్‌దుకాణాల ద్వారా సరఫరా చేస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చింది. ఇచ్చిన హామీ అమలులో భాగంగా సన్నబియ్యం పథకాన్ని పలు దఫాలుగా వాయిదా వేసుకుంటూ వస్తూ చివరిగా ఎట్టి పరిస్థితుల్లో ఉగాది నుంచి సరఫరా చేస్తామని మంత్రులు మొదలుకుని, సీఎం వరకు చెప్పుకుంటూ వస్తున్నారు.

ఉగాది సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలకు సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించి వారి కళ్ళల్లో ఆనందోత్సాహాలను నింపడమే ప్రభుత్వ ధ్యేయమని సీఎం రేవంత్‌రెడ్డి పత్రికాముఖంగా తెలియజేసిన సంగతి విధితమే.

**-నెరవేరనున్న దశాబ్ధాల కళ**

చౌకదుకాణాల ద్వారా లబ్ధిదారులకు సరఫరా చేసే బియ్యం తినడానికి అమోధయోగ్యమైన సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తామని గత అనేక సంవత్సరాలుగా ప్రభుత్వాలు చెప్పుకుంటూ వస్తూనే ఉన్నాయి. 2019 సంవత్సరం ఎన్నికల ప్రచారాల్లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా వాగ్దానం చేసి ఆచరణలో అమలు చేయడం వల్ల కాక చేతులెత్తేశారు. 2023 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 2వ పేజీలో...

ర్త్రాషంలో సుమారు 91లక్షల 20వేల రేషన్‌కార్డులు ఉండగా సుమారు 2.83కోట్ల లబ్ధిదారులు చౌకదుకాణాల ద్వారా బియ్యం తీసుకుంటున్నారు. వీటిలో సుమారు 70 మంది బియ్యం తినడానికి అనువుగా లేకపోవడంతో బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుంటూ పథకం మూలాలను నీరుగారుస్తున్నారు. అయితే లబ్ధిదారులందరికి సన్నబియ్యం సరఫరా చేస్తే నూటికి నూరు శాతం తినడానికి ఉపయోగపడుతుందని, దీని ద్వారా ఈ పథకం యొక్క ఆశయం నెరవేరుతుందని విశ్లేషకులు తెలియజేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 44 మండలాల్లో 7,05,947 మంది కార్డుదారులు సుమారు 1.26లక్షల క్వింటాల బియ్యాన్ని ప్రత నెల లబ్ధిపొందుతున్నారు. దీనికనుగుణంగా ఈ నెల 30వ తారీఖు ఉగాది నాడు పౌరసరఫరాల శాఖ మంత్రి నియోజకవర్గం అయిన హుజూర్‌నగర్‌లోని మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి పుణ్యక్షేత్రంలో ఉదయం పంచాంగ శ్రవణం అనంతరం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేతులమీదుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. అనంతరం ఏప్రిల్ 1వ తారీఖు నుంచి చౌకదుకాణాలలో ప్రతి ఒక్క కార్డుదారుడికి సన్నబియ్యాన్ని అందజేయనున్నట్లు మంత్రులు తెలియజేశారు.

# చివరికి వాగు ఇసుకే..

# ఖాయమైంది

## గోదావరి లీడ్‌ని ఎస్టిమేషన్ నుంచి తొలగించారు

అటవీశాఖకు ఆర్‌అండ్‌బి పెనాలిటీ కట్టారట
ఎంత కట్టారో.. ఎంతకి కట్టారో డిఈఈ చెప్పరు
అసలాయన ఫోనే తీయరు
ఈ దారి బ్రిడ్జిల కోసం కాదని "ర.భ" శాఖే ఒప్పుకుంది
డిఎఫ్‌ఓ అయితే లిఖితపూర్వకంగా ఇచ్చారు
హైలెవెల్ కాదంటే లోలెవెల్ అని అర్థమా
ఎట్టకేలకు గిరిజనులకు దారి చిక్కుతున్నది

**దమ్మపేట/దమ్మపేట ఏజన్సీ**

పూర్వపు గవర్నర్ తమిళసైతో సహా మంత్రులు, ఎంపిలు, ఎంఎల్ఎలు, కలెక్టర్లు, ఇలా ప్రతీ అధికార శిబిరమూ.. పూసుగుంట రహదారి నిర్మాణానికి తలోచెయ్యి వేసిన విషయం మళ్ళీ చెప్పక్కర్లేదు. వీరందరి కృషి వల్ల దశాబ్దాలుగా అడవుల్లో గడ్డుకాలాన్ని అనుభవించిన గిరిజన కుటుంబాలకు



2వ పేజీలో...



2వ పేజీలో...

**ఖమ్మం ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లాలో శుక్రవారం ప్రారంభమైన పదవతరగతి పరీక్షలు ప్రశాతంగా కొనసాగాయి. మొదటి రోజు ఈ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడంతో

## ప్రశాంతంగా ప్రారంభమైన..

# పది పరీక్షలు

మొదటి రోజు 99.84 శాతం విద్యార్థుల హాజరు

# ఉగాది కానుక

**(మొదటి పేజీ తరువాయి..)**

తరుపున ప్రభుత్వం ఏర్పడితే కార్డుదారులకు సన్నబియ్యం సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ పథకం ప్రారంభించడంతో అనేక దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ప్రజల కళ నెరవేరుతున్నట్లు ఆనందోత్సాహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకం అమలుతో ప్రభుత్వం ఇప్పటి వరకు అమలు చేసిన సంక్షేమ పథకాలకు పదిరెట్లు మైలేజ్ పెరగనున్నట్లు ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ యొక్క పథకం ప్రణాళిక బద్ధంగా పూర్తి స్థాయిలో అమలు చేస్తే ప్రభుత్వంపై పేదలకు ఎనలేని గౌరవం, ప్రేమాభిమానాలు పెరుగుతాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో రూ.55లు పైబడి ధర పలుకుతున్న సన్నబియ్యం రేషన్‌కార్డు ద్వారా ఒక సభ్యుడికి 6 కేజీలు చొప్పున ఉచితంగా ఇవ్వడంపై ప్రజలు ఆనందోత్సాహాన్ని వ్యక్తం చేయనున్నారు.

**-ఆచరణ సాధ్యమేనా .. ప్రభుత్వం ముందు అనేక సవాళ్ళు**

సన్నబియ్యం పథకం అమలు చేస్తానని ప్రభుత్వం ముందుకు అడుగు ... వెనకకు నాలుగు అడుగులు వేయడంపై అనేక అనుమానాలు, ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్రంలో ఉన్న 91,19,268 రేషన్‌కార్డులలో 2,82,77,859 కుటుంబసభ్యులు లబ్ధిదారులుగా ఒక్కొక్కరికి 6 కేజీల చొప్పున ఉచిత బియ్యం సరఫరా చేస్తున్నారు. అయితే ఈ కార్డులన్నింటికి నెలకు సుమారు 1.62కోట్ల మెట్రిక్‌టన్నుల బియ్యం అవసరం. అంటే సంవత్సరానికి సుమారు 20కోట్ల మెట్రిక్ టన్నులు సన్నబియ్యం అవసరం. అయితే ప్రభుత్వ అధికారుల అంచనా ప్రకారం ఇప్పటికి పౌరసరఫరాల గోడౌన్‌లలో రూ.8లక్షల టన్నుల వరకు సన్నబియ్యం నిల్వలు ఉన్నట్లు తెలియజేస్తున్నారు. ఇట్టి బియ్యం రాబోయే నాలుగు నెలల వరకు మాత్రమే సరిపోతాయి. మిగిలిన 8 నెలల పాటు సన్నబియ్యం సరఫరా చేయాలంటే సన్నబియ్యం సేకరణ కత్తి మీద సామేనని పౌరసరఫరాల అదికారులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అంతేకాక ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో 23 మండలాలో 445 చౌకదుకాణాలు ఉన్నాయి. వీటిలో ఏఎఫ్‌సీ, ఎఫ్ఎస్‌సీ కలిపి 2,94,519 కార్డులను, ఖమ్మం జిల్లాలో 21 మండలాలలో 750 చౌకదుకాణాలకు గాను ఏఎఫ్‌సీ,ఎఫ్ఎస్‌సీ కలిసి 4,11,423 కార్డులు కలిగి ఉన్నాయి. ఇట్టి కార్డులకు నెలకు ఒక్క ఇంటికి భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో 53,642:67 క్వింటాలు, ఖమ్మం జిల్లా 72,307:20క్వింటాల సన్నబియ్యం అవసరం. ఇంత భారీ స్థాయిలో బియ్యం ప్రతి నెల సరఫరా చేయాలంటే తగినన్ని నిల్వలు జిల్లాలో లేవని, అదికారులే చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా ఇన్ని కోట్ల మంది ప్రజలకు లబ్ధిచేకూర్చే పథకంలో ఒడిదుడుకులు ఎన్ని ఎదురైనా అధికారులు ప్రణాళికబద్ధంగా వ్యవహరించి సమస్యలను అధిగమిస్తూ ముందుకు వెళ్ళాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

**-ఇప్పటికే చౌకదుకాణాలలో నిల్వ ఉన్న దొడ్డు బియ్యం సంగతేంటి ?**

భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో 23 మండలాలకు గాను 6 మండల లెవెల్ స్టాక్ పాయింట్ల (ఎంఎల్ఎస్) ద్వారా 445 చౌకదుకాణాలకు, ఖమ్మం జిల్లాలో 21 మండలాలకు గాను 8 మండల లెవెల్ స్టాక్‌మార్కెట్ల ద్వారా నిత్యావసర వస్తువులు సరఫరా చేయబడుతున్నాయి. ఇట్టి సరఫరా చేసిన బియ్యం లబ్ధిదారులు పంపిణీ అనంతరం ప్రతి నెల భారీ స్థాయిలో నిల్వలు ఉంటున్నాయి. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో మార్చి నెల బియ్యం పంపిణీ అనంతరం అధికారిక లెక్కల ప్రకారం 11,281:32క్వింటాల దొడ్డు బియ్యం, అదేవిధంగా ఖమ్మం జిల్లాలో 19,701: 52 క్వింటాల దొడ్డు బియ్యం నిల్వలు ఉన్నాయి. అంటే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు 31వేల క్వింటాల బియ్యం నిల్వలు ఉన్నాయి. 1వ తారీఖు నుంచి సన్నబియ్యం పథకం ప్రారంభిస్తే నిల్వలో ఉన్న 31వేల క్వింటాల దొడ్డు బియ్యం పరిస్థితి ఏంటని చౌకదుకాణ డీలర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్న నిల్వలను కార్డుదారులకు సరఫరా చేసి ఏప్రిల్ నెలకు గాను సరఫరా చేసిన సన్నబియ్యాన్ని తరువాత వచ్చిన లబ్ధిదారులకు ఇస్తే చౌకదుకాణాల వద్ద తీవ్ర ఘర్షణ వాతావరణం ఏర్పడుతుందని, ఇట్టి పరిస్థితులల్లో లబ్ధిదారుల నుంచి ఎదురయ్యే సమస్యలను తట్టుకోవడం నా వల్ల కాదని చౌకరుకాణాలలో నిల్వ ఉన్న దొడ్డు బియ్యాన్ని తిరిగి ఎంఎల్ఎస్ పాయింట్‌లో తీసుకుని పూర్తి స్థాయిలో సన్నబియ్యాన్ని సరఫరా చేస్తేనే చౌకదుకాణాలు నడుపగలమని లేదంటే లబ్ధిదారుల నుంచి ఎదురయ్యే వ్యతిరేకతను మేము తట్టుకోలేమని డీలర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఇప్పటి వరకు చౌకదుకాణాల్లోను దొడ్డు బియ్యం నిల్వలను తక్షణమే పౌరసరఫరాల అధికారులు రిటర్న్ తీసుకునే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలని చౌకదుకాణ డీలర్లు కోరుతున్నారు.

# చివరికి వాగు ఇసుకే ఖాయమైంది

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈరోజు బాహ్య ప్రపంచంతో సంబంధ బాంధవ్యాలు ఏర్పడబోవడం ముదావహం. ఐతే ఈ మహా యజ్ఞంలో మా పత్రిక కూడా గతంలో అనేక సందర్భాల్లో కాసింత నెయ్యి పోసింది. ఐతే ఈ మార్గంలో నిర్మిస్తున్న కల్వర్టులకు అడవుల్లోని వాగుల ఇసుకని పెద్దఎత్తున పోగేసి వాడేస్తున్న అక్రమాన్ని మాత్రం అడ్డుకోవడం తెలిసిందే. ఎందుకంటే ఆర్అండ్‌బి ఎస్టిమేషన్‌లో గోదావరి ఇసుకని వాడాలని స్పష్టంగా ఉంది. లీడ్ అక్కడిదే ఇచ్చారు. అలాంటప్పుడు కేంద్ర రిజర్వ్ ఫారెస్ట్ చట్టాలను ఉల్లంఘించి, ఇసుకని సేకరించడం ఒక తప్పయితే., నదుల్లోని ఇసుకకు బ్రూమ్ శ్యాండ్‌కి నాణ్యతలో తేడాలుంటాయని శాస్త్రీయంగానే ధృవీకరించ బడింది. ఈ విషయాలను గత సంచికలో కూలం కషంగా చెప్పడం జరిగింది. ఇంజనీర్లు తమ లీడ్‌లో అందుకే గోదారి నుంచి తేవాలన్నారు కదా. ఐతే ప్రభాతవార్త వరుస కథనాలను అందించిన క్రమంలో అటవీశాఖ వారు ఆర్అండ్‌బి కాంట్రాక్టర్లు అక్రమంగా పోగేసిన ఇసుక కుప్పలకు "పెనాలిటీ వేశారని" ఎఈ రామిశెట్టి శ్రీనివాసరావు మా ప్రతినిధులకు తెలిపారు. ఐతే ఎంత క్వాంటిటీకి వేశారు, పెనాలిటీ తగిలించిన సరుకుని కాంక్రీట్ వర్కులకు వాడవచ్చా., ఒకవేళ వాడుకునే వెసలుబాటు ఉంటే.,ఏదైతే పెనాలిటీ వేయబడిందో ఆ సరుకు సరిపోతుందా ? ఇంకా అదనంగా మళ్ళీ వాగుల్లోని ఇసుకని తెస్తున్నారా ? అనే ప్రశ్నలకు ఆయనవద్ద సమాధానం లేదు. ఎందుకంటే ఈ అక్రమ సేకరణను అడ్డుకోగలిగే శక్తి ఇక్కడ లేదనే అపప్రద ఉన్న క్రమంలో, మళ్ళీ వాగుల్ని తొలిచేసినా చూసేదెవరనే కనుక. పైగా గోదావరి ఇసుకే గొప్పదనుకోవడం పొరపాటని, వాగుల్లో ఇసుక కూడా నాణ్యమైందేనని ఆయన సాంకేతిక రహస్యాన్ని బయటపెట్టారు. అలాంటప్పుడు ఆర్అండ్‌బి వారు ఈ ఇసుకనే లీడ్‌గా తీసుకోవచ్చు కదా, గోదావరి నుంచి తెచ్చుకోవాలని ఎందుకు నిర్దేశించుకున్నారో సమాధానం చెప్పాలి. గిరిజన ప్రయోజనాలకు విఘాతం కలుగుతున్నది కాబట్టే మేం ఈ వార్తని అందిస్తున్నాం. వారికి నాణ్యమైన పనులు చేతికందాలని, చెత్తచెదారం తెచ్చి మమ అనిపించరాదని మాత్రమే మా తపన. ఇప్పుడు చెప్పండి.,వాగుల్లోని దుబ్బ ఇసుకతో నిర్మాణాలు చేస్తే అవి పదికాలాలపాటు నిలబడతాయా అనే ప్రశ్నకు, అక్కడి గిరిజన సమాజానికే మీరు సమాధానం చెప్పండి.

**గోదావరి లీడ్‌ని ఎస్టిమేషన్లో తొలగించారా**

ఈ పూసుగుంట రహదారికి తొలుత ఇచ్చిన ఎస్టిమేషన్లో "గోదావరి లీడ్" ఇచ్చారు. ఐతే ప్రభాతవార్త కథనాలతో అటవీఇసుకని తోడేసుకున్న సందర్భంలో ఆ సరుక్కి పెనాలిటీ కట్టినందున, విధిగా ఇదే ఇసుకని నిర్మాణానికి వాడాల్సి వచ్చినందున, ఇక నది ఇసుకతో అవసరం లేనందున, ఎస్టిమేషన్‌లో ఏదైనా మార్పులు చేస్తారా అనేది మరో ప్రశ్న. ఎందుకంటే దూరం నుంచి ఇసుకని తేనప్పుడు.,స్థానిక ఇసుకనే వాడేసి నప్పుడు మరి బిల్లుల చెల్లింపు కూడా సరిచేయాల్సి ఉంటుంది కదా ? చూద్దాం.,పేమెంట్లు ఎలా ఇస్తారో., రికార్డులు ఎక్కడికీ పోవుకదా.

**రహదారి నిర్మాణం మాత్రమే-హెచ్ఎల్‌బిలు లేవు**

డిఎల్‌సి తీర్మానం (తేది:15.02.2024) లో పూసుగంట రహదారి గురించి ఈవిధంగా ఉన్నది. ముందుగా డిఎఫ్ఓ ఏం చెప్పారో గమనిద్దాం. "ఆర్‌సి నెంబర్:110/2019/డి1 తేది: 13.02.2024 ద్వారా మేం (అటవీశాఖ) చెబుతున్నదేమంటే ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ద్వారా ఏదైతే నిర్దేశించబడి, హెక్టారు విస్తీర్ణంలోపు మళ్ళింపుకు ప్రతిపాదనలున్నాయో ఇందులో "ఎట్టిపరిస్థితుల్లోనూ సెక్షన్ : 3(2) ఆఫ్ ఆర్ఓఎఫ్ఆర్ ఏక్ట్-2006 ద్వారా హైలెవెల్ బ్రిడ్జిల నిర్మాణానికి అనుమతింపబడని" అంటూ తన నివేదిక ఇచ్చారు. అదేవిధంగా జిల్లా ఆర్అండ్‌బి అధికారి నివేదిక కూడా ఇలానే చెప్పింది. హెచ్ఎల్‌బి నిర్మాణం అసలు చెయబోమని, ఈ డైవర్షన్ అనేది ఆ పర్పస్ కోసం కాదని, కేవలం అప్రోచ్ రోడ్ ప్రొవైడింగే అంటూ విడమరచి చెప్పారు. హైలెవెల్ కాదంటే లోలెవెల్ అని అర్ధమా అనేది తెలియడంలేదు. పోనీ లోలెవెల్ బ్రిడ్జిల నిర్మాణానికి ఆ తీర్మానం అనుకూలమైతే "పనిగట్టుకుని ఆ ముక్కని అక్కడ పెడితే" బాగుండేదనే వాదనలున్నాయి. సరే ఏదయినా ఎవరైనా గిరిజనుల ప్రయోజనం కోసమే కదా. చివరిగా చెప్పేదేమంటే గోదావరి ఇసుక తెచ్చి మారుమూల గిరిజనులకు నాణ్యమైన నిర్మాణాలు చేయమని ఎస్టిమేషన్లు చెబుతుంటే.,వాగు ఇసుకైనా ఫర్వాలేదు, ఇదీ నాణ్యమైందేనంటుంటే, భావితరాలకు పనికొచ్చే కాంక్రీట్ స్ట్రక్చర్ల భవిష్యత్తేంటో మరి.

# ప్రశాంతంగా ప్రారంభమైన టెన్త్ పరీక్షలు

**(మొదటి పేజీ తరువాయి..)**

జిల్లా అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్ల నిర్వహణకు సక్సెస్ సాధించారు. ఎక్కడ ఎటువంటి లోటుపాట్లకు తావులేకుండా జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.సోమశేఖరశర్మ పటిష్టమైన ఏర్పాట్ల నిర్వహణ చేశారు. జిల్లా వ్యాప్తంగా 16417 మంది విద్యార్ధులు హాజరుకావాల్సి ఉండగా 16391 మంది హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా కేవలం 26 మంది విద్యార్ధులు పరీక్షకు హాజరు కాలేదు. 99.84 శాతం హాజరుశాతం నమోదైంది. మొదటి రోజు ప్రారంభమైన పదవతరగతి పరీక్షల నిర్వహణ తీరు ఎలా ఉంటుందోనని జిల్లా అధికార యంత్రాంగం ఆందోళన చెందినప్పటికి విద్యార్ధులు వారి తల్లిదండ్రులు ఇతర సిబ్బంది అన్ని వర్గాలకు చెందిన యంత్రాంగం ఆయా పరిధిలో తమ సహాయసహకారాలు అందించడంతో ఈ పరీక్షలు మరింత ముందుకు సాగేందుకు బీజం పడింది. ఈ పదవతరగతి పరీక్షలు సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. తొలిరోజు తమ పిల్లలను తల్లిదండ్రులు ప్రత్యక్షంగా పరీక్ష సెంటర్లకు తీసుకువచ్చి పరీక్ష హాల్‌లోకి వెళ్లే వరకు పరీక్ష సెంటర్ల వద్దే ఉన్నారు. వారి పిల్లలకు ఆల్‌దిబెస్ట్ చెబుతూ పరీక్ష సెంటర్లకు సాగనంపారు. సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన హాల్‌టికెట్ల నెంబర్లను ఏ గదిలో పడిందో ఆయా నెంబర్లను ఆసక్తిగా విద్యార్ధుల తల్లిదండ్రులు పరిశీలించారు. పోలీసులు పటిష్టమైన బందోబస్తును 144సెక్షన్‌ను అమల్లో ఉంచారు.



# కిడ్నీల సమస్యతో బాధపడుతున్న జర్నలిస్టుకు ఆర్థిక సహాయం

**మానవత్వం చాటుకున్న టీయూడబ్ల్యూజె(టీజేఎఫ్) బృందం**

**ఖమ్మం మార్చి21, ప్రభాతవార్త :**

గత కొన్ని రోజులుగా కిడ్నీల వ్యాధి సమస్యతో బాధ పడుతుఖ్నమ్మం నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పేరబోయిన తిరుపతి రావు కు టీయూ డబ్ల్యూజె(టీజేఎఫ్)యూనియన్ అండగా నిలిచి మానవత్వంచాటుకుంది.జర్నలిస్టు అనారోగ్య పరిస్థితిని తెలుసుకున్న టీయూ డబ్ల్యూజె(టీజేఎఫ్) జర్నలిస్టుబృందం శుక్రవారం ఖమ్మం నగరంలోని ప్రశాంతి నగర్ లో నివసిస్తున్న తిరుపతి రావు స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని పరామర్శించారు.వైద్య ఖర్చుల నిమిత్తం జర్నలిస్టు కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఆరోగ్య పరంగా ఎలాంటిసమస్య వచ్చిన యూనియన్ దృష్టికి తీసుకురావాలని, తక్షణమే పరిష్కరించి అండగా నిలుస్తామని జర్నలిస్టు కుటుంబానికి భరోసా కల్పించారు.అంతే కాకుండా తిరుపతి రావుకు వైద్యం అందిస్తున్న డాక్టర్ ను ఫోన్ ద్వారా సంప్రదించి మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు. బాధితున్నిపరామర్శించిన వారిలోటీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, టిఎస్ చక్రవర్తి, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు వనం నాగయ్య, జిల్లా నాయకులు ఉదయ్, మందుల ఉపేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీషా అశోక్, ఆర్ టివి శేఖర్, మహిళా ప్రతినిధి వంగూరి ఈశ్వరి, వెంకటకృష్ణ, ఆంథోటీ శ్రీనివాస్,హరీష్, పాశం వెంకటేశ్వర్లు, పొన్నెబోయిన పానకాలరావు, బాబు, వెంకటేశ్వర రెడ్డి, ఇస్స్రంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, పి సి డబ్ల్యూ నరేష్, అక్షర విక్షణం రమేష్, ప్రజా వాక్యం వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.ఫోన్ లో పరామర్శించిన రాష్ట్ర మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ....

జర్నలిస్టు తిరుపతి రావు అనారోగ్య పరిస్థితిని జిల్లా నాయకత్వం,రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లగానే తక్షణమేస్పందించిన రాష్ట్ర మాజీ ప్రెస్ అకాడెమీ చైర్మన్, టీయూ డబ్ల్యూజె (టీజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతీ సాగర్ లు శుక్రవారం తిరుపతి రావు కు స్వయంగా ఫోన్ చేసి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని జర్నలిస్టుకు సూచించారు. ఆరోస్యమస్య తీవ్రతరమైన, హాస్పిటల్ వైద్యం విషయం లో ఎలాంటి సహాయసహకారాలు కావాలన్న జిల్లా నాయకత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

# వ్యక్తి ఆత్మహత్య

**క్రైమ్ ఖమ్మం మార్చి 21 ప్రభాతవార్త:**

ఇంట్లో భార్య భర్తల మధ్య స్వల్ప వివాదం వెరసి మనస్థాపంతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇది, ఖానాపురం హావేలి పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి, కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన, గింజపల్లి నవీన్ (30) కొంతకాలం క్రితం ఖమ్మం లోని కపిరాజు నగర్ రోడ్ నెంబర్ 9 నందు తన భార్య భాను శ్రీ తో కలిసి నివసిస్తున్నాడు, నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో సూపర్వైజర్ గా పని చేస్తున్న అతను రోజువారీగా డ్యూటీ కి వెళ్లి వస్తుంటాడు, ఇంట్లో చిన్న చిన్న గొడవలు వల్ల ఆస్పత్రి నుండి ఇంటికి భోజనానికి వెళుతున్నానని చెప్పి వెళ్ళాడు, ఇంట్లో భార్య లేనిది చూసి చీరతో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని మృతి చెందాడు , మృతుడు తండ్రి సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు,

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

## - క్షతగాత్రుని పరామర్శించిన డాక్టర్ మట్ట

**సత్తుపల్లి మార్చి 21 ప్రభాతవార్త :**


మృతురాలి ఫైల్ ఫోటో

గత వారం క్రితం కుమార్తెకు వివాహం చేసి సంతోషంగా ఆమెను చూసి రావడానికి వెళ్ళి తిరిగి కారులో వస్తున్న తల్లిదండ్రులకు బేతుపల్లి సమీపంలోకి రాగానే రోడ్డు ప్రమాదంలో భార్య మృతి చెందిన సంఘటన శుక్రవారం జరగటంతో పెళ్లి ఇంట్లో విషాదం నెలకొంది. వివరాలు ప్రకారం సత్తుపల్లి పట్టణంలోని కాకర్లపల్లి రోడ్ లో నివాసం ఉంటున్న ఆదప రాజేంద్రప్రసాద్ భార్య పుష్పవతులు కారులో అశ్వారావు పేట కుమార్తె వద్దకు వెళ్ళి వస్తుండగా బేతుపల్లి సమీపంలోకి రాగానే రోడ్డు ప్రమాదం శుక్రవారం జరిగింది. ఈ ప్రమాదంలో భార్య పుష్పవతి మృతి చెందగా తీవ్ర గాయాలైన రాజేంద్రప్రసాద్ను సత్తుపల్లి ప్రభుత్వ వైద్యశాలకు 108 ద్వారా తరలించి



చికిత్స చేస్తున్నారు. వారం క్రితమే కూతురికి వివాహం చేసి సంతోషంగా ఉన్న ఆ కుటుంబంలో రోడ్డు ప్రమాదంలోభార్య పుష్పవతి మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. ప్రమాద విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ప్రమాదంలో తీవ్రంగా గాయాలైన అదపా రాజేంద్ర ప్రసాద్ ను పరిశీలించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను డాక్టర్ కోరారు. మృతి చెందిన భార్య పుష్పవతి మృతదేహాన్ని సందర్శించి డాక్టర్ మట్టా దయానంద శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన వెంట మండల ఆర్యవైశ్య సంగం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ మొరిశెట్టి సాంబశివ గుప్తా చల్లగుల్ల నరసింహారావు తోట సుజలా రాణి పలువురు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**అన్నపురెడ్డిపల్లి/ చంద్రుగొండ ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని శుక్రవారం విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన ఘటన చోటు చేసుకున్నది వివరాల్లోనికి వెళితే అన్నపురెడ్డిపల్లి గ్రామానికి చెంది నసంఘు సాని నారాయణ 48 సంవత్సరాలు అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇంట్లో కొబ్బరికాయలు కోసేందుకు కొబ్బరి చెట్టు ఎక్కి కాయలు కోస్తున్న క్రమంలో పక్కనే ఉన్న విద్యుత్ లైన్ పై కొబ్బరి మట్ట పడటంతో దాంతో విద్యుత్ సరఫరా కావడంతో నారాయణ కింద పడడంతో అక్కడే ఉన్న కొందరు హుటాహుటిన ఎర్రగుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు భార్య ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై చంద్రశేఖర్ కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

# ఆశ్రమ పాఠశాల విద్యార్థి మృతి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండల పరిధిలోని నారాయణరావు పేట గిరిజన బాలుర వసతి గృహంలో 6వ తరగతి చదువుతున్న సోయం సుకుమార్ (11) అనే విద్యార్థి జ్వరంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. దుమ్ముగూడెం మండలం పెద్ద బండి రేవు గ్రామానికి చెందిన విద్యార్థి సుకుమార్ కు జ్వరం రావడంతో హాస్టల్ సిబ్బంది తల్లిదండ్రులకు సమాచారం అందించారు. దీంతో ఈ నెల 15వ తేదీన కుటుంబ సభ్యులు సుకుమార్ ని ఇంటికి తీసుకుని వెళ్లారు. అనంతరం ఈనెల 17వ తేదీన భద్రాచలం ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ విద్యార్థి సుకుమార్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతి చెందాడు. దీంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

# విద్యను అట్టగుడు వర్గాలకు దూరం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## - జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

**కొత్తగూడెం టౌన్, మార్చి 21 - ప్రభాతవార్త:**



విద్యను అట్టగుడు వర్గాలకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దూరం చేస్తుందని జైభీమ్ రావ్ భారత్ పార్టీ(జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు.శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యా రంగానికి 15 శాతం నిధులను కేటాయిస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించి కేవలం 7.57 శాతం కేటాయించి చేతులు దులుపుకున్నారని,ఇటీవల ప్రకటించిన రాష్ట్ర బడ్జెట్ రూ.3,04,965 కోట్లతో ప్రవేశపెట్టి విద్యారంగానికి కేవలం రూ.23,108 కోట్లు మాత్రమే కేటాయించారని,ఈ అరకొర నిధులు ఉద్యోగుల జీతభత్యాలకు కూడా సరిపోవని విమర్శించారు.దీంతో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టిన ప్రతీ మండల కేంద్రానికో హైస్కూల్,జూనియర్ కాలేజీ,ప్రతీ నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల,ప్రతీ జిల్లా హెడ్ క్వార్టర్ లో పీజీ కళాశాల నిర్మించడం ఎలా సాధ్యమవుతుందో రాష్ట్ర ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు. ఈకార్యక్రమంలో సాయి, పుణెం మురళి,బాబీ, తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ ను ఢీకొన్న ఆటో

## - ఒకరికి తీవ్ర గాయాలు

**కామేపల్లి, మార్చి 21 ప్రభాతవార్త :**



కామేపల్లి మండలం ముగ్గిగూడెం స్టేజి వద్ద ఆటో, మోటార్ సైకిల్ ను ఢీకొన్న సంఘటనలో హరిశ్చంద్రపురం కు చెందిన జర్పల రమేష్ శుక్రవారం తీవ్రంగా గాయపడ్డా రు.అందుకు సంబంధించిన వివరములు ఇలా ఉన్నాయి. ఖమ్మం వెళ్లి తిరిగి ఇంటికి మోటార్ సైకిల్ పై వెళ్తుండగా ముగ్గిగూడెం స్టేజి వద్ద ఆటో ఢీ కొట్టింది.దీంతో రమేష్ కు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడి న అతనికి కామేపల్లి 108 ఈఎంటి బొల్లు లింగమూర్తి, పైలెట్ పోతన బోయిన సుధాకర్ రావు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసు పత్రికి తరలించడం జరిగింది.

# భగత్‌సింగ్ ఆశయ సాధనకై నేటి యువత నడుం బిగించాలి..

**కొత్తగూడెం టౌన్, మార్చి 21 - ప్రభాతవార్త:**

యువకిశోరం, స్వాతంత్ర సమరయోధుడు, నేటి యువతకు రోల్ మోడల్ అయిన షహీద్ భగత్ సింగ్ 94వ వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఎం హనుమాన్ బస్తీ శాఖ ఆధ్వర్యంలో స్థానిక సీపీఎం నాయకులు గూగులోత్ సక్రం అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది. నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు భూక్య రమేష్ మాట్లాడుతూ... నాటి బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా భారత ప్రజల ప్రజాస్వామ్య పద్ధతులకు రక్షించాలని లౌకిక భారతదేశాన్ని బ్రిటిష్ చెరసాలల నుండి కాపాడాలని కోరుతూ అనేక పోరాటాలు తనదైన శైలిలో నిర్వహించి నేటి యువతరానికి దిక్సూచిగా నిలిచిన భగత్ సింగ్ ఆశయ సాధన కోసం ప్రతి యువకుడు నడుం బిగించాలని లౌకిక ప్రజాస్వామ్య దేశాన్ని మతోన్మాద కబంధ హస్తాల నుండి రక్షించాలని ఆయన అన్నారన్నారు. ఈ సభలో అత్యధిక మంది యువకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎన్,ఎస్ రాజు, గుగులోత్ సక్రం, వై వెంకటేశ్వరరావు, బాబురావు రాజారాం, రామకృష్ణ, గిరి వేణు ,అల్తాఫ్, అయూబ్ , శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# వేదాంతపురంలో సిసి రోడ్లకు భూమిపూజ

**అశ్వారావుపేట అర్బన్, మార్చి 21 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని వేదాంతపురం గ్రామంలో నూతన సిసి రోడ్ల నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేయడం జరిగింది. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కృషితో మంజూరైన సిసిరోడ్లను నాయకులు జూపల్లి రమేష్, తుమ్మా రాంబాబు తదితరులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈక్రమంలో జూపల్లి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మన జిల్లా మంత్రుల సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని, ఇందిరమ్మ రాజ్యంలో ప్రతీఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూన చిన్నారావు, దాది వెంకటేశ్వరావు, సత్యనారాయణ, వినాయకరావు, గద్దం వెంకటేశ్వరావు, సింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పేట కాంప్లెక్స్‌లో బాలకవి సమ్మేళనం

**అశ్వారావుపేట రూరల్, మార్చి 21 ప్రభాతవార్త:**

ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా భానుదయ సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో అశ్వారావుపేట కాంప్లెక్స్ లోని స్థానిక హైస్కూల్‌లో శుక్రవారం బాలకవి సమ్మేళనం నిర్వహించారు. ప్రముఖ కవి డాక్టర్ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కవి తన కవిత్వంతో సమాజగమనాన్ని మార్చవచ్చునని అన్నారు. కవిత్వ భావనను చిన్నప్పటినుండే అలవర్చుకోవాలని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా కవులు ప్రభాకరాచార్యులు, వెంకటేశ్వరావులను పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బేబిపద్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి రోజు పదవ తరగతి పరీక్షలు ప్రశాంతం

### -ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని శుక్రవారం జరిగిన పదవ తరగతి పరీక్షలు మొదటిరోజు ప్రశాంతంగా ముగిసాయి. దుమ్ముగూడెం మండలంలోని మూడు సెంటర్‌లలో మొత్తం 490 మంది విద్యార్థులు ఉండగా .. అందులో 488 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారు. కే.రేగుబల్లిలో 143 మంది విద్యార్థులకు గాను 143 మంది విద్యార్థులు హాజరు అవ్వగా, నర్సాపురం జడ్పీహెచ్ఎస్‌లో 150 మంది విద్యార్థులకు 149 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవ్వగా ఒక విద్యార్థి గైర్హాజరయ్యారు. అలాగే కొత్తపల్లి పరీక్ష కేంద్రంలో 197 మంది విద్యార్థులకు గాను 196 మంది పరీక్షలకు హాజరు అవ్వగా ఒక విద్యార్థి గైర్హాజరయ్యారు. పదవ తరగతి పరీక్ష మొదటి రోజు ప్రశాంతంగా జరిగినట్లు దుమ్ముగూడెం ఎంఈవో సున్నం సమ్మయ్య విలేకర్లకు తెలిపారు.

## ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

### -సిఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథం

బూర్గంపహాడ్, మార్చి 22,ప్రభాతవార్త:



ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని సిఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథం డిమాండ్ చేశారు. సిఐటియూ ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండలంలోని మోరం పల్లి బంజర గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద శుక్రవారం నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు.సిఐటియు ఆధ్వర్యంలో ప్లే కా ర్డ్స్ తో నిరసన తెలియజేశారు. ఈ సందర్భం గా రామనాథం మాట్లాడుతూ .. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేల ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు పి.ఎ ఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఆయన అ న్నారు. 24 గంటలు వైద్య సేవలలో ఆశా వర్క ర్లు పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.కోవిడ్ సమయంలోను అంటు వ్యాధులను సైతం లె క్కచేయకుండా ఆశాలు వైద్య సేవలు అందిం చారని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ఆశా వర్కర్ల చేత అనేక రకమైన పను లు,ఇంటింటి సర్వేలు చేయిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అనేక సంవత్సరాలుగా అపరి ష్కృతంగా ఉన్న ఆశా వర్కర్ల సమస్యలను ప్ర భుత్వాలు పట్టించుకోవడంలేదని ఆయన ఆరో పించారు. ఆశాలు పనిచేస్తున్న శ్రమకు తగ్గ పారి తోషకం ఇవ్వటం లేదని ఆయన అన్నారు. ఇక నైనా ప్రభుత్వాలు ఆశా వర్కర్లు చేస్తున్న శ్రమకి తగ్గ పారితోషికాన్ని ఇవ్వాలని, కనీస వేతనం నె లకు రూ.26 వేలు ఇవ్వాలని ఆయన అన్నా రు.అనంతరం మెడికల్ ఆఫీసర్ కు సమస్యల తో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈ కా ర్యక్రమంలో సిఐటియు కో కన్వీనర్ గుంటక కృష్ణ, ఆశా వర్కర్లు బుచ్చమ్మ, తారా,దేవి, పండగ చిట్టెమ్మ, వీ కళావతి, బి భారతి, ఎం నాగమణి,బాయమ్మ, కే కృష్ణవేణి, జె ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## టీబీడే సందర్భంగా శాస్త్రీయ రంగోలీ పోటీలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




ప్రపంచ టీబీ డే లో భాగంగా శుక్రవారం ప్రభుత్వ బహుళార్థ సాధక ఆరోగ్య కార్యకర్తల శ్రీ గిరిజన శిక్షణా పాఠశాలలో శాస్త్రీయ రంగోలీ పోటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ చైతన్య మాట్లాడుతూ .. విద్యార్థులలో క్షయ వ్యాధి పట్ల అవగాహన చాలా అవసరమని ప్రతి ఒక్కరూ నివారణ కొరకు తమ వంతు కృషిగా పాటుపడాలని తెలియజేశారు. జిల్లా పీపీఎం, ఏసీఎస్ఎం సమన్వయకర్త సోమయ్య మాట్లాడుతూ ... క్షయ వ్యాధి లక్షణాలు, నిర్ధారణ, నివారణ చర్యలు గురించి వివరించి క్షయ వ్యాధి నిర్మూలన కై విద్యార్థుల చేత క్షయ వ్యాధి నివారణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో టీబీ హెల్త్ విజిటర్ పద్మ,పీఎండీటీ టీబీ హెచ్ఐవీ కో.ఆర్డినేటర్ సోయం బాబురావు, ఏసీఎఫ్ కోఆర్డినేటర్ టీబీ అలెర్ట్ ఇండియా ఎన్జీవో వెంకటేశ్వర్లు, సిబ్బంది హాజరయ్యారు.

## ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు ప్రారంభం

బూర్గంపహాడ్ ,మార్చి 22,ప్రభాతవార్త:



బూర్గం పహాడ్ మండల కేంద్రంలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా శుక్రవారం ప్రారంభమయ్యాయి. మొత్తం 4పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో 171 మంది విద్యార్థుల కు 171 విద్యార్థులు హాజరయ్యారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 180 మంది విద్యార్థుల కు 180 మంది విద్యార్థులు హాజరయ్యారు. టి ఎస్ ఆర్ ఎస్ గురుకుల పాఠశాలలు 170 మంది విద్యార్థుల కు 170 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఉప్పుసాక ఆశ్రమ పాఠశాల విద్యార్థులు106మంది విద్యార్థుల కు 105 మంది విద్యార్థులు హాజరయ్యారు .1 విద్యార్థి గైర్హాజరయ్యారు. మండల విద్యాశాఖ అధికారి యదు సింహారాజు పర్యవేక్షించారు .ప్రథమ చికిత్స కేంద్రాలతో పాటు మౌలిక వసతులు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు లో ఉండడంతో పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు. 4 సూపరిండెంట్లు 4డి ఓ లు 36 మంది ఇన్విజిలేటర్లు ఆయా సెంటర్లలో సిట్టింగ్ స్క్వాడ్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లు పర్యవేక్షించారు. పరీక్షలు ఉదయం 9:30 నుంచి 12 గంటల 30 వరకు నిర్వహించారు.

## దేశ రక్షణకు భగత్ సింగ్ స్ఫూర్తితో మరో స్వాతంత్రోద్యమం

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



భగత్ సింగ్ 94వ వర్ధంతి సభలు భద్రాచలం పట్టణంలో 1వ వార్డు 19వ వార్డు 20 వార్డుల నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ సాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ లు దేశ స్వాతంత్రం కోసం చిన్న వయసులోనే ఉరితాలను ముద్దాడిన యువకిశోరాలని వారి త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్రం అని అన్నారు. అసమానతలు లేని, దోపిడీ లేని స్వతంత్ర భారతం కావాలని భగత్ సింగ్ కోరుకున్నారని అది సోషలిస్టు విధానంలోనే సాధ్యమని భగత్ సింగ్ గట్టిగా విశ్వసించారని అన్నారు. భగత్ సింగ్ లోని శాస్త్రీయ దృక్పథం నేటి సమాజానికి అవసరమని అన్నారు. నేడు దేశంలో మతాన్ని రాజ్యంతో విడదీయలేనంతగా కలిపేసి మత ప్రాతికిన రాజకీయ సమీకరణకు పాల్పడుతున్న పరిస్థితుల్లో భగత్ సింగ్ ఇచ్చిన స్ఫూర్తితో మత చాందసవాదుల నుండి, కార్పొరేట్ శక్తుల నుండి ఈ దేశ రక్షణకు మరో స్వాతంత్ర ఉద్యమం నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు ఎన్ . లీలావతి,డి రాఘవయ్య, భూపేంద్ర, శాఖ కార్యదర్శులు ఆది,డి రామకృష్ణ ,జి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

## చలివేంద్రం ప్రారంభం

బూర్గం పహాడ్ ,మార్చి 22,ప్రభాతవార్త:



మండల పరిధిలోని మొరంపల్లి బంజరు గ్రామం బస్టాండ్ ప్రాంతంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శుక్రవారం మండల అభివృద్ధి అధికారి జమలారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రయాణికుల దాహార్తిని తీరుస్తుందని ఎండలు మండిపోతున్న తరుణంలో ఇలాంటి చలివేంద్రం చాలా అవసరమని ప్రయాణికుల ను దృష్టిలో పెట్టుకొని గ్రామపంచాయతీ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజలు, ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భవాని గ్రామస్తులు సా రెడ్డి దామోదర్ రెడ్డి, అలవాల సీతారామిరెడ్డి, చేతుల పెద్ద రత్నం, సోము ఆదిరెడ్డి, కైపు నాగిరెడ్డి, బెజ్జం వెంకటరామిరెడ్డి, ధనసరి శ్రీను, సత్యం, సెనగ మల్లేశ్వరరావు, నంద్యాల ఏడుకొండలు, పుట్టి రాజేష్, కొండయ్య, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.




## కోటి దాటిన వాహన పార్కింగ్ (ఆశీల) వేలంపాట

### -రికార్డు ధరలో దక్కించుకున్న భూక్యా రంగా

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం గ్రామపంచాయతీకు సంబంధించిన వాహన పార్కింగ్ ఫీజు, గోదావరి రేవుపాట, కొత్తమార్కెట్‌లోని మంగళవారం సంత ఆశీలు, చర్చి రోడ్డు నందు గల షాప్ నెంబర్1,2, పిల్లల పార్కు షాప్ నెంబర్ 2కు 2025 -2026 ఆర్థిక సంవత్సరంకు గాను భద్రాచలం గ్రామపంచాయతీలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్యనిర్వహణ అధికారి చెరుకుమిల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన బహిరంగ వేలంపాట నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వేలంలో వాహన పార్కింగ్ ఆశీలు కోటి రూపాయల మార్క్ దాటడంతో భద్రాచలంలో వేలంపాట చర్చనీయాంశంగా మారింది. గత సంవత్సరం రూ.98లక్షలకు వెళ్ళిన ఆశీలు ఈ సంవత్సరం రూ.1కోటి 25లక్షలకు భద్రాచలంకు చెందిన భూక్యా రంగా వేలంలో పాల్గొని వాహనాల పార్కింగ్ ఆశీలను దక్కించుకున్నారు. కొత్త మార్కెట్ మంగళవారం సంత ఆశీలను రూ.3,80,000లకు భూక్యా రంజిత్ పాడుకున్నారు. కొర్సా చిన్నబాబుదొర ఫెర్రీను రూ.27,25,000లకు, కుప్ప గిరిబాబు చర్చిరోడ్ షాపు 1ను రూ.1,45,200లకు, కుప్ప గిరిబాబు చర్చిరోడ్డు షాపు2ను 1,32,000లకు రాజనేని మధుచిల్డ్రన్ పార్క్ షాపు -1ను 90,200లకు వేలంలో పాడుకుని దక్కించుకున్నారు. ఈ వేలంపాటలో ఈ కార్యక్రమంలో పంచాయతీ డివిజనల్ అధికారి సుధీర్‌బాబు, ఎస్సై విజయలక్ష్మి, బిల్‌కలెక్టర్ కనకరాజు, జూనియర్ అసిస్టెంట్ వంశీ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టీచింగ్ అండ్ లెర్నింగ్ ప్రారంభం

### -ప్రారంభించిన ఎంఈవో టి.రమ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా విద్యార్థులు కనీస సామర్థ్యాలు త్వరితగతిన నేర్చుకుంటారని భద్రాచలం మండల విద్యాశాఖ అధికారి టి.రమ అన్నారు. శుక్రవారం భద్రాచల పట్టణంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, జగదీష్ కాలనీ నందు ఏఐ టీచింగ్ అండ్ లెర్నింగ్ ప్రోగ్రాంని జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారిల ఆదేశానుసారం ఆమె ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ కార్యక్రమం విద్యార్థుల కనీస సామర్థ్యాలను అభివృద్ధి పరచడానికి ఏఐ టూల్స్ ఉపకరిస్తాయని విద్యార్థులు వాటిని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐటీసీకు చెందిన ప్రోగ్రాం మేనేజర్ జయప్రకాష్ మాట్లాడుతూ .. ఐటిసి భద్రాచలం వారి సహకారంతో భద్రాచల పరిసర ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని, పాఠశాలకు మౌలిక వసతుల సదుపాయాలు, ప్రథమ్ ద్వారా వాలంటీర్ల నిర్వహణ, ప్రథం ఇన్ఫోటెక్ వారి ద్వారా కంప్యూటర్ విద్య, హెల్త్ ఐజిన్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నామని పాఠశాలలకు కావలసిన కనీస అవసరాలు తీర్చడానికి ముందుంటామని తెలియజేశారు. విద్యార్థులు సర్వతో ముఖాభివృద్ధి చెందాలి అంటే విద్య ద్వారా మాత్రమే సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో ఐటిసి ప్రోగ్రాం ఆఫీసర్ గీత ప్రవల్లిక, ప్రదమ్ రీజనల్ మేనేజర్ సందీప్, ప్రదం ఇన్ఫోటెక్ కోఆర్డినేటర్ ప్రసాద్, హెల్త్ అండ్ ఐజిన్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు నాగమణి, సైదులు, లక్ష్మి, అనురాధ, రామలక్ష్మి, సీత, మనీషా విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం జిల్లాలో ఉత్తమ మండల విద్యాశాఖ అధికారిగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సన్మానించబడిన ఎంఈవో రమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం సన్మానించారు.

## మహాసభలను జయప్రదం చేయండి

**- టీజీవో అధ్యక్షులు వెంకట పుల్లయ్య**



కొత్తగూడెం టౌన్, మార్చి 21 - ప్రభాతవార్త: ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో ఈనెల 23న కొత్తగూడెం క్లబ్‌లో జరుగనున్న ప్రకృతి ఆరోగ్య మహాసభలను విజయవంతం చేయాలని, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, సంగం వెంకట పుల్లయ్య విజ్ఞప్తి చేశారు. శుక్రవారం బస్టాండ్ సమీపంలో గల ప్రకృతి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆశ్రమం ముఖ్య సలహాదారు వెంకట పుల్లయ్య పాల్గొని మాట్లాడారు. శారీరక, మానసిక ఆరోగ్యాలతో పాటు, పర్యావరణ ప్రకృతి పరిరక్షణలపై వక్తలు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ బి రోహిత్ రాజు, జి.కవిత నాయుడు సింగరేణి జనరల్ మేనేజర్ (పర్సనల్), ఎల్ భాస్కర్ నాయక్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, అబ్దుల్ రహమాన్ కొత్తగూడెం డిఎస్పి, మున్సిపల్ కమిషనర్ సుజాత లు పాల్గొని తమ సందేశాలు ఇస్తారని వెల్లడించారు. ఆరోగ్య పరిరక్షణ, మానసిక ఒత్తిడిని జయించడం ఎలా, జల సంరక్షణ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం, ఆనందమయ జీవితం మొదలైన అంశాల పైన, ముఖ్య వక్తలుగా ప్రముఖ ప్రకృతి కవి, కాళోజీ అవార్డు గ్రహీత, కొత్తగూడెం ఆశ్రమం వ్యవస్థాపక అధ్యక్షులు జయరాజు, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, సైకాలజిస్ట్, రెండు తెలుగు రాష్ట్రాల స్టెప్ సమన్వయకర్త, డా. ప్రత్యూష సుబ్బారావు., ప్రముఖ సీనియర్ సర్జన్, జాతీయ బాలోత్సవ్ కన్వీనర్ డా.వి. రమేష్ బాబు, సీనియర్ ఆకుపంచర్ తెరపిస్ట్ డా. అనిల్ కుమార్ తెంబరేని., జాతీయ జల సాధన సమితి అధ్యక్షులు, ఫ్లోరోసిస్ నివారణ ఉద్యమ నేత, సహజ అడవి సృష్టికర్త దుశర్ల సత్యనారాయణ, ప్రముఖ ప్రకృతి వ్యవసాయకులు, వరల్డ్ మిలీనీర్ రైతు అవార్డు గ్రహీత లోకసాని పద్మా రెడ్డి, సింగరేణి రిటైర్డ్ జీఎం శనగ వెంకటేశ్వరరావు, లు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. అన్ని రకాల ఆరోగ్యాల పైన, సమగ్ర మైనటువంటి అవగాహన పెంచుకునేందుకు, ప్రధానంగా మానసిక ఒత్తిడిలను జయించేందుకు. ఈ సమావేశంలో ఆశ్రమ సలహాదారు జినుగు బాలశౌరి, కోఆర్డినేటర్ జి. సుగుణ రావు, కొత్తగూడెం మున్సిపల్ గ్రీన్ అంబాసిడర్ మొక్కల వెంకటయ్య, తుంపుదు శివ,సబ్బని రాజేష్, కొత్తపల్లి రమేష్ బాబు, శంకర్ బంగారి, దయానంద సాగర్, కృష్ణకుమారి లు పాల్గొన్నారు.

## అటవీ దినోత్సవం సందర్భంగా 5కే రన్

లక్ష్మీదేవిపల్లి, మార్చి 21 - ప్రభాతవార్త:



ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా 5కే రన్ ప్రకాశం స్టేడియం నుండి సి ఎస్ ఆర్ సెంట్రల్ పార్క్ వరకు చేపట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీ అధికారి కిష్టగౌడ్, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ యు. కోటేశ్వరరావులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డివిజన్ రేంజ్ అధికారులు శ్రీనివాసరావు ప్రసాదరావు ఎల్లయ్య ముక్తార్ హుస్సేన్ మరియు రామవరం రేంజర్ శ్రీనివాస్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్స్ అందరూ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల నిరసన కార్యక్రమానికి కాపు సీతాలక్ష్మీ సంఘీభావం

కొత్తగూడెం టౌన్, మార్చి 21 - ప్రభాతవార్త:



జర్నలిస్టుల కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గత ప్రభుత్వం మాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు మున్సిపాలిటీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి 10 ఎకరాల స్థలం కేటాయించారు, కానీ ఇప్పటి వరకు కొత్త ప్రభుత్వం ఏర్పాడి 16 నెలలవుతున్న జర్నలిస్టు లకు అప్పగించకపోవడం వారిని మోసం చేయడమేనని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ ప్రభుత్వాన్ని విమర్శించారు. శుక్రవారం పట్టణంలో గంగా బిషన్ బస్తీ లో జర్నలిస్టుల నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం ఇండ్ల స్థలం మంజూరు చేసినప్పటికీ తదనంతర కాలంలో ప్రభుత్వం మారడం కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చి జర్నలిస్టు ల ఇండ్ల స్థలాలు ప్రక్రియ ను ఆటకెక్కించిందని ఆరోపించారు. సిఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో జర్నలిస్టు ల సమస్య ను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.. స్థానిక ఎంఎల్ఏ కునంనేని సాంభశివరావు సాధారణ రేటు తోనే వారికి ఇండ్ల స్థలాలు మంజూరు చేసేందుకు కృషి చేయాలని , కరోనా లాంటి కష్ట కాలంలో కూడా కుటుంబాలను వదిలి సమాజం కోసం జర్నలిస్టులు పని చేశారని , కొంత మంది కరోనా వైరస్ బారిన పడి మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్ లో జర్నలిస్టు లు చేపట్టే ప్రతీ కార్యక్రమానికి బీ ఆర్ ఎస్ పార్టీ తరుపున మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, మాజీ కౌన్సిలర్ లు వేముల ప్రసాద్, అంబుల వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాన్ని అదిరోహించాలి

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి**




కొత్తగూడెం లీగల్, మార్చి 21 - ప్రభాతవార్త: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి శుక్రవారం వేపలగడ్డ, సుజాతనగర్ లో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ లో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పదవ తరగతి పరీక్షలు జరగబోతున్న తరుణంలో విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి హాస్టల్ ను తనిఖీ నిర్వహించారు. హాస్టల్ నిర్వహణ మరియు సౌకర్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బ్యూలా రాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## కలెక్టర్, ఎస్పీలను కలిసిన సింగరేణి కొత్త డైరెక్టర్

కొత్తగూడెం, మార్చి 21 - ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ డైరెక్టర్ (పా)గానూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా డైరెక్టర్ సూర్యనారాయణ జిల్లా కలెక్టర్, ఎస్పీలను మర్యాద పూర్వకంగా కలిశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజులను కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. శాలువ కప్పి సత్కరించారు. డైరెక్టర్ (ప్రాజెక్టు ప్లానింగ్) వెంకటేశ్వర్లు, యన్. రాధాకృష్ణ, జనరల్ మేనేజర్ (ఎస్టేట్స్), చందా లక్ష్మీనారాయణ జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ), యన్. రాధాకృష్ణ, జనరల్ మేనేజర్ (ఎస్టేట్స్), జె. వేణుమాధవ్, ఎస్వో టూ జీ.యం.(సెక్యూరిటీ), బి. తౌరియా, జూనియర్ ఎస్టేట్ అధికారి, డి. నారాయణరెడ్డి, జూనియర్ ఇన్ స్పెక్టర్‌లు పాల్గొన్నారు.




## తొలిరోజు 'పది' పరీక్షలు ప్రశాంతం



కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 21 - ప్రభాతవార్త: పదో తరగతి పరీక్షలు తొలిరోజు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి. తొలిరోజు పరీక్షలకు మొత్తం 73 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణకు 73 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, ఐదుగురు ఫ్లయింగ్ స్క్వాడ్లు, ఏడుగురు రూట్ అధికారులు. 73 మంది డిపార్టుమెంటల్ అధికారులు, 26 మంది సెంటర్ కస్టోడియన్లు, 73 మంది సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశారు. మొత్తం 12,269 మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా 12,235 మంది పరీక్ష రాశారు. 34 మంది గైర్హాజరయ్యారు. 25 మంది ప్రైవేట్ విద్యార్థులకు గాను 18 మంది హాజరుకాగా, ఏడుగురు గైర్హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ రెండు సెంటర్లను, డీఈవో ఏడు సెంటర్లను, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 29 మంది పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

## విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో 'హైపర్' కార్యాచరణ

లక్ష్మీదేవిపల్లి, మార్చి 21 – ప్రభాతవార్త:




ప్రకృతి వైపరీత్యాల వలన భారీ వర్షాలు , ఈదురు గాలులు సంభవించినపుడు అతి తక్కువ సమయంలో విద్యుత్ పునరుద్ధరణ చేపట్టడానికి "హైపర్" అనే కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ జి.మహేందర్ తెలిపారు.

"హైపర్" అనగా
హెచ్– హెడ్ క్వార్టర్ లో అప్రమత్తంగా ఉండుట
ఏ– సిబ్బంది , సామాగ్రి సమీకరణ
ఐ– సమాచార సేకరణ , చేరవేయుట
పీ – పటిష్ట వ్యూహాన్ని అమలు పరచుట
ఈ– నిర్దిష్ట కార్యాచరణ అమలు
ఆర్ – విద్యుత్ సరఫరా పున్నరుద్దరించుట.

సమర్థవంతంగా "హైపర్"ను నిర్వహించడానికి ప్రతి ఒక్క ఉద్యోగి భాధ్యతతో హెడ్ క్వార్టర్ లో ఉండి అవసరమైన మెటీరియల్, సిబ్బంది ఏర్పాటు చేసుకోవాలి. అనంతరం సమాచారాన్ని తీసుకొని అట్టి సమాచారాన్ని సరిగ్గా చేరవేయడం, మెటీరియల్, సిబ్బంది ని సమీకరించి ప్రణాళిక చేయడం తదనంతరం అమలు చేయడం, విద్యుత్ సరఫరాను పున్నరుద్దరించడం. ఈ "హైపర్" కార్యాచరణ ప్రణాళిక భారీ వర్షాలు, ఈదురు గాలులు సంభవించినపుడు చాల బాగా ఉపయోగపడుతుందని, విద్యుత్ పున్నరుద్ధరణ వేగవంతం అవుతుందని వివరించారు. వినియోగదారులకు అతి తక్కువ సమయంలో విద్యుత్ సరఫరా అందించడానికి ఎంతగానో దోహద పడుతుందని అన్నారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి కార్యాచరణను మెరుగు పరుచుకుంటూ గణనీయమైన అభివృద్ధి సాధించే దిశగా ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు.

## ఘనంగా ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు

రుద్రంపూర్, మార్చి 21 – ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమ నాయకుడు జనం మనసులు గెలిచిన నాయకుడు జనం కోసం పరితపించే సేవకుడు గౌరవనీయులు మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ గారి పుట్టినరోజు వేడుకలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సొప్పరి క్రాంతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారులతో కేక్ కటింగ్ చేపించి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన రంజిత్ కి అభినందనలు తెలుపుతూ ఈ కార్యక్రమానికి విచ్చేసిన నాయకులు మాట్లాడుతూ ఈటల రాజేందర్ అన్నకు రానున్న రోజుల్లో పెద్ద పదవులు వచ్చి ప్రజలకు మరింత సేవ చేసే భాగ్యం కలగాలని అదేవిధంగా రాజేందర్ అన్న ఇంటికి వెళ్లిన ప్రతి ఒక్కరికి ప్రతిరోజు పొద్దున టీ టిఫిన్ నుండి మొదలుపెడితే మధ్యాహ్నం రాత్రి భోజనం వరకు ఇంటికి వెళ్లిన ప్రతి ఒక్కరికి భోజన వసతులు ఏర్పాటు చేస్తున్న ఘనత ఒక ఈటెల రాజేందర్ అన్నకే దక్కిందని తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి పార్టీ మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జీవీకే మనోహర్, బుడగం రవి, నరేంద్రబాబు, రవీందర్, జల్లారపు శ్రీను, సుజాతనగర్ మండల అధ్యక్షులు వెంకన్న, చుంచుపల్లి మండల కార్యదర్శి బడే రమేష్, పొన్నగంటి రాజు,మహిళా అధ్యక్షురాలు స్వప్న, పెరబోయిన నరసింహ, సానబోయిన రాజు, పైడయ్య, పాల్వంచ రాజు, చింటూ,బుర్ర సతీష్, తాతపూడి అనిల్, మహేష్, బజరంగ్దళ్ కిరణ్, వేణు, కోలా హరీష్, కేశవ సత్యనారాయణ, గంటా శ్రీనివాస్, రతన్ లాల్ , చింతల శంకరయ్య, బండారి యాదగిరి, తుంపురు శివ, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



## దాహం తీర్చేందుకు తొలిఅడుగు

అన్నపరెడ్డిపల్లి/ చంద్రుగొండ ప్రభాతవార్త:





వేసవి కాలం ప్రయాణికులకు బాటసారులకు దాహం తీర్చేందుకు తొలిఅడుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో యర్రగుంట గ్రామంలో గల బస్ స్టాండ్ భవనంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ చాలివేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు రమణ,యువజన మండల అధ్యక్షులు నరేష్ కలసి ప్రయాణికులకు మజ్జిగ,మంచినీళ్ళు పోసి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవి కాలం ప్రారంభంలో తోలిఅడుగు ఫౌండేషన్ సభ్యులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ఎంతో మంది దాహాన్ని తీర్చుతున్నారు అని అన్నారు. తోలిఅడుగు ఫౌండేషన్ వారు విద్యార్థులు కోసం అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ పెద పిల్లలకు ఆర్థిక సహాయం అందిస్తూ మరో అడుగు ముందుకు వేసి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ఎంతో మందికి మచి నీళ్ళు అందించడం చాల సంతోషం అని అన్నారు.ఈ కార్యక్రమంలో తొలి అడుగు సభ్యులు గోపాల్,లాలయ్య,ఆర్.ఆర్ ఫార్మసీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## అడవిలో జంతువులకు నీటి ఎద్దడి లేకుండా నీటి గుంతలు ఏర్పాటు

**- ఎఫ్.డి.ఓ కోటేశ్వరరావు**



చంద్రుగొండ ప్రభాతవార్త :

భద్రాద్రి కొత్తగూడెం డివిజన్ లోని అటవీ ప్రాంతాల్లో అడవి జంతువులకు నీటిఎద్దడి నివారణకు నీటి గుంతలు ఏర్పాటు చేస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం అటవీ శాఖ ఫారెస్ట్ డివిజన్ అధికారి కోటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం చంద్రుగొండలోని రేంజ్ కార్యాలయంలో విలేఖరులకు వివరాలు వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో 150 రకాల జంతువులు ఉన్నాయన్నారు. అటవీ ప్రాంతాల్లో జంతువుల కోసం నీటి గుంతలు ఏర్పాటు చేయకపోతే నీటి కోసం అవి బయటకు వస్తాయన్నారు. అటవీ జంతువులు అటవీ ప్రాంతాల నుంచి బయటకు రాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆయా ప్రాంతాల్లో బీట్ అధికారులతో ప్రత్యేక నిఘాలు ఏర్పాటు చేస్తూ జంతువులు బయటకు రాకుండా చూస్తున్నామన్నారు. డివిజన్ లో అటవీ జంతువుల పరిరక్షణకు 50 నిఘా నేత్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అడవి జంతువులను వేటాడేందుకు వచ్చేవారి చిత్రాలను చూసి వారిని పట్టుకుని ఇద్దరిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు కొత్తగూడెం డివిజన్ లో 500 ఎకరాల్లో ప్లాంటేషన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. వేసవికాలం కావడంతో అటవీ ప్రాంతాల్లో నిప్పు పెట్టకుండా ఐదు మీటర్ల పరిధిలో ఫైర్ లైన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ అధికారి సిహెచ్ ఎల్లయ్య ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.




## పెద్దమ్మ తల్లి నీ బిడ్డలకి నువ్వే న్యాయం చేసి ఆదుకోవాలి అమ్మ

**- పెద్దమ్మతల్లికి వినతి పత్రం**



పాల్వంచ రూరల్, మార్చి 21 – ప్రభాతవార్త:

పాల్వంచ మండలం కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం నూతన కమిటీలో స్థానికులకు అవకాశం కల్పించలేదంటూ నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ ర్యాలీగా వెళ్లి అమ్మవారి గుడిలో వినతిపత్రం సమర్పించారు.. ఈ సందర్భంగా గంధం నరసింహారావు మాట్లాడుతూ... కేశవాపురం, జగన్నాధపురం గ్రామస్తులు అనేక ఏళ్లుగా అమ్మవారి సేవలో దేవాలయ అభివృద్ధికి, విశేషంగా కృషి చేస్తున్నారని అన్నారు. అలాంటిది ఇప్పుడు నూతన పాలకమండలిలో స్థానికులను విస్మరించి కొత్తవారిని తీసుకోవడం ఏంటంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు తమకు జరుగుతున్న అన్యాయాన్ని గమనించి, స్థానికులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కొండం పుల్లయ్య,పెద్దయ్య, బానోత్ కుమార్, వీరభద్రం, గంధం సతీష్, లక్ష్మణ్, దేవ, వెంగళరావు, సత్యనారాయణ,రమేష్, ఉదయ్, నాగేష్, కృష్ణ, భాస్కర్, రాము, మహేష్, శ్రీను, జంపన్న, నరసింహ, నాగేశ్వరరావు, లిఖిత్, సతీష్, స్వరూప, శ్రీరంగ, దేవి, కళ్యాణి, మల్లీశ్వరి సుమ, సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు నాయకుల ముందస్తు అరెస్టు




అన్నపురెడ్డి పల్లి/చంద్రుగొండ ప్రభాతవార్త:

సిఐటియు ఆధ్వర్యంలో అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చలో హైద్రాబాద్ సందర్భంగా ముందస్తుగా అన్నపురెడ్డిపల్లి మండల సిఐటియు నాయకులు జంగిలి వెంకటరత్నం నీ శుక్రవారం అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా వెంకటరత్నం మాట్లాడుతూ కార్మిక సమస్యలు కోసం శాంతియుతంగా ధర్నాకు బయలుదేరుతున్న సిఐటియు నాయకులు అక్రమ అరెస్టులు చేయడం సారి కాదని ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలిపే హక్కులు ప్రతి ఒక్కరికీ ఉంటాయి అని అన్నారు.

## కళల భావితరాలకు అందించడం గొప్ప కృషి

### - మధిరలో రెండు రాష్ట్రాల స్థాయి నాటక పోటీలు

**మధిర మార్చి 21 ప్రభాతవార్త :**



అంతరించిపోతున్న నాటక రంగ రంగస్థల కళా కౌశల్యాన్ని భావితరాలకు అందించేందుకు శ్రీ సీతారామాంజనేయ కళాపరిషత్ చేస్తున్న కృషి అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు అన్నారు. కళాపరిషత్ ఆధ్వర్యంలో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల స్థాయి నాటక పోటీలు, శుక్రవారం పట్టణంలోని శ్రీ లక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో కళ పరిషత్ అధ్యక్షుడు గడ్డం సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను మధిర పట్టణ అదనపు ఎస్సై వాకా చంద్రశేఖర రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మధిర మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు కళాకారుల ఏకపాత్రాభినయాలను తిలకించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచీకరణ పరిస్థితులతో ప్రాచీన కళలు రంగస్థల నాటక రంగం కళాకారులు వారి ప్రతిభను ప్రదర్శించే పరిస్థితులు మృగ్యంగా



మారాయని అన్నారు. నాటికలలను కళాకారులను ప్రోత్సహిస్తూ మధిర ప్రాంతంలో శ్రీ సీతా రామాంజనేయ కళాపరిషత్ నిర్వహిస్తున్న పాత్ర అభినందనీయమన్నారు. కళాపరిషత్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రెండు రాష్ట్రల స్థాయిలో ఏకపాత్రాభినయం, నాటక సన్నివేశ సీన్లు పోటీలు ఈనెల 23 వరకు కొనసాగనున్నట్లు కళాపరిషత్ అధ్యక్షుడు గడ్డం సుబ్బారావు తెలిపారు. తొలి రోజు పలువురు కళాకారులు తమ తమ నటన కౌశల్యంతో ఏకపాత్రాభినయాలు నాటక సీన్ల ప్రదర్శనలు ఇచ్చి ఆహుతులను అబ్బురపరిచారు. కళాకారులకు జ్ఞాపకాలు ప్రశంస పత్రాలను హాజరైన అతిధుల చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాపరిషత్ గౌరవఅధ్యక్షులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, కార్యదర్శి గడ్డం శ్రీనివాసరావు, బాబ్లా, జంగాల గురువులు, ఇరుకుల్ల లక్ష్మీ నరసింహారావు న్యాయ నిర్ణయితలు తాటికొండ నరసింహారావు పాకాల పాటి రోశయ్య తదితరులు పాల్గొన్నారు.




## మార్కెట్ గోడౌన్లు పరిశీలించిన మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు



**బోనకల్, ప్రభాతవార్త:**

మార్కెట్ కమిటీ ప్రత్యేక కార్యదర్శి చంద్రశేఖర్ తో కలిసి చైర్మన్ బండారు నరసింహారావు బోనకల్,చిరునోముల మార్కెట్ సబ్ యార్డ్ లను శుక్రవారం పరిశీలించి గోడౌన్లో నిల్వలు,యార్డ్ సామర్థం,ఇంకా ఏవైనా నూతన నిర్మాణాలు గురించి అడిగి తెలుసుకున్నారు.అక్కడి నాయకులు ముందుగా శాలువాతో సత్కరించి స్వాగతం పలికినారు అనంతరం బోనకల్ యాడ్ నందు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, ప్రహరీ నిర్మాణం, ప్లాట్ఫామ్స్ కావాలి అని అడిగినారు. అలాగే చిరునోముల సబ్ యాడ్ నందు సిసి రోడ్ నిర్మాణం, ప్రహరీ నిర్మాణాలు కావాలని అడిగినారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారి దృష్టికి తీసుకువెళ్లి యార్డ్ ల అభివృద్ధికి కావలసిన నిధులు మంజూరు చేయిస్తానని చైర్మన్ నరసింహారావు హామీ ఇచ్చినారు .ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ దినేష్ కుమార్.మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆవులూరి సత్యనారాయణ రెడ్డి,బోనకల్ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి కోటి, పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్, ఎర్రుపాలెం మండల మైనార్టీ అధ్యక్షుడు షేక్ జానీ భాష, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా తొలిరోజు టెన్త్ పరీక్షలు..

### - ఒక్క విద్యార్థి గైర్హాజరు

**మధిర మార్చి 21 ప్రభాతవార్త :**



రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు మధిర మండలంలో తొలి రోజు ప్రశాంతంగా ముగిసాయి. మండల పరిధిలో మొత్తం 1035 మంది విద్యార్థులు 5 సెంటర్లలో పరీక్షలకు హాజరు కావలసి ఉండగా, హరిజనవాడ హైస్కూల్ పరిధిలో ఒక విద్యార్థి పరీక్షకు గైర్హాజరయ్యాడు. పట్టణంలోని టీవీఎం ఉన్నత పాఠశాల, సిపిఎస్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికోనత పాఠశాల, హరిజనవాడ హై స్కూల్ తో పాటు సిరిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. నిర్దేశిత విద్యాశాఖ నిబంధనల మేరకు ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను కూడా పరీక్షలకు అనుమతించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు తో పాటు ప్రాథమిక వైద్యం, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల ను అందుబాటులో ఉంచారు. తొలి రోజు మండలంలో జరిగిన పరీక్షల ను పర్యవేక్షించేందుకు ప్రత్యేక తనిఖీ అధికారులు సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాగా కాగా పరీక్ష కేంద్రాల వద్దకు గంటకు ముందుగానే చేరుకున్న విద్యార్థులు కోలాహలంగా కనిపించారు. తల్లిదండ్రులు పాఠశాలల ఉపాధ్యాయులు పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకొని విద్యార్థులను పరీక్షకు పంపడం కనిపించింది. ఈ పరీక్షా కేంద్రాలకు చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ గా తోట నరసింహారావు, మురళీమోహన్, డి వెంకటేశ్వర్లు, విజయశ్రీ, సాధు సమాధానం, కొమ్ము శ్రీను, వెంకట్రావమ్మ, స్వప్న, నారాయణ దాస్, వీరయ్య, కస్టోడియన్ ఎస్ కె నాగూర్ వలి, సి సెంటర్ కస్టోడియన్ పోలె సుధాకర్ తదితరులు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. .

## అభివృద్ధి పనులకు సీఎస్ఆర్ నిధులు కేటాయించాలి

### - పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు, ప్రభాతవార్త, 21 :**

పినపాక నియోజకవర్గంలోని సింగరేణి ప్రభావిత ప్రాంతమైన మణుగూరు పట్టణానికి, పరిసర గ్రామాల అభివృద్ధి కోసం రూ.5కోట్ల సీఎస్ఆర్ నిధులు కేటాయించాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సింగరేణి సీఅండ్ఎండీ బలరాం నాయక్‌ను కోరారు. హైదరాబాద్‌లోని సీఅండ్ఎండీ కార్యాలయంలో బలరాంనాయక్‌ను కలిసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరు సమస్యలపై సుధీర్ఘంగా చర్చించి ప్రతిపాధించిన పలు అభివృద్ధి పనులకు నిధులు కోటాయించాలని కోరారు. ప్రధానంగా కట్టువాగు, కోడిపుంజులవాగు, మొట్లవాగు, నేరెళ్ల చెరువుతో పాటు సమితిసింగారం చెరువులకు సంబంధించి పూడికతీతలకు రాబోయే వర్షాకాలం నాటికి పనులు పూర్తైయ్యేలా నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన సింగరేణి సీఅండ్ఎండీ బలరాంనాయక్ ప్రతిపాధిత పనుల వివరాలను అందజేసినట్లయితే మణుగూరు ఏరియా జనరల్‌మేనేజర్‌కు సంబంధిత అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అదేశాలిస్తామని హామీనిచ్చారు.

## మొక్కజొన్న పంటలను పరిశీలించిన అధికారులు

**బోనకల్, ప్రభాతవార్త :**



జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని చిరు నోమల గ్రామంలో మండల తహసిల్దార్ అనిశెట్టి పున్నమి చందర్, మండల వ్యవసాయ శాఖ అధికారి పసునూరి వినయ్ కుమార్, ఆర్ ఐ మతం నవీన్ కుమార్, ఇరిగేషన్ ఏఈ, ఏఈఓ, పంచాయతీ కార్యదర్శి, రైతులతో కలిసి శుక్రవారం మొక్కజొన్న పంటలను పరిశీలించారు. పరిశీలించిన అనంతరం మొక్కజొన్నకు నీళ్లు సక్రమంగా అందుతున్నాయా లేదా అంటూ రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు అనుసరిస్తున్న వ్యవసాయ పద్ధతులను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయంపై సమగ్ర నివేదికను పై అధికారులకు తెలియజేయునన్నట్లు తెలిపారు. ఇకనుండి ప్రతి సోమవారం ,శుక్రవారం మండలంలో వ్యవసాయ పంటలను కలెక్టర్ ఆదేశాలతో పరిశీలన జరుగుతుందని తెలిపారు.

## మెడికల్ కార్డుకు గడువుపెంపు

### - మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

**మణుగూరు, ప్రభాతవార్త, 21 :**

సింగరేణి మాజీ ఉద్యోగులు మెడికల్‌కార్డు పొందేందుకు గడువు పెంచినట్లు మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఈ మేరకు ఏరియా డీజీఎం(పర్సనల్) రమేష్ అధికారికంగా శుక్రవారం ఒక ప్రకటన చేశారు. సింగరేణి ఉద్యోగిగా పనిచేసి వివిధ కారణాలతో పదవీవిరమణ పొందిన ఉద్యోగులు, వారి భార్యలతో కార్పోరేట్‌స్థాయిలో వైద్యసేవలు అందించే నిమిత్తం సింగరేణి యాజమాన్యం కల్పించిన సీపీఆర్ఎంఎస్ మెడికల్‌కార్డు సౌకర్యం కొరకు ధరఖాస్తు చేసుకునేందుకు యాజమాన్యం మరోమారు సర్క్యూలర్ జారీచేసి చివరిసారిగా అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి కార్పోరేట్ జారీచేసిన సర్క్యూలర్ ప్రకారం ప్రస్తుతం మెడికల్‌కార్డు పొందని పదవీవిరమణ పొంది




అర్హతకలిగిన ఉద్యోగులు రూ.60 వేల కాంట్రిబ్యూషన్‌తో ఈ పథకంలో చేరవచ్చునని తెలిపారు. మార్చి 31, 2025లోపు అవకాశం ఉన్న అర్హతకలిగిన మాజీ ఉద్యోగులు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి పూర్తివివరాల కొరకు పర్సనల్ డిపార్టుమెంట్‌లోని ఏటీబీసెల్‌ను సంప్రదించాలని డీజీఎం పేర్కొన్నారు.

# శ్రీరామనవమి ఏర్పాట్లు విజయవంతం చేయాలి

**-అధికారులకు కేటాయించిన పనులను పకడ్బందీగా నిర్వహించాలి**
**-వేసవి దృష్ట్యా మజ్జిగ ప్యాకెట్లు, మంచినీటి సరఫరా విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**
**-వంతెన పై క్రేన్లను సిద్ధంగా ఉంచాలి**
**-భక్తులు గోదారిలోకి వెళ్లకుండా పటిష్ట భారీ ఏర్పాటు చేయాలి**
**-నాటు పడవలను, గజయితగాళ్లను సిద్ధంగా ఉంచాలి**
**-24 గంటలు వైద్యసేవలు అందించాలి**
**-పోలీసుల సహకారంతో మొబైల్ తలంబ్రాల కౌంటర్లు కూడా ఏర్పాట్లు చేయాలి**
**-అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తప్పవు**
**-భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు**

భద్రాచలం, ప్రభాతవార్త :

శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం మరియు మహా పట్టాభిషేకం మహోత్సవాలు తిలకించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తమకు అప్పగించిన పనులను ఈనెల 31 వరకు సంబంధిత అధికారులు దిగ్విజయంగా పూర్తి చేసి తమకు కేటాయించిన విధులను పగడ్బందీగా నిర్వహించాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరములో వచ్చేనెల 06 మరియు 07 తేదీలలో జరిగే శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవాలకు చేపట్టవలసిన కార్యాచరణపై జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సంబంధిత అధికారులతో డివిజన్ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా అధికారులకు ఆదేశించిన మేరకు కళ్యాణ జరుగు మిథిలా స్టేడియంలో కళ్యాణ మండపాన్ని 24 సెక్టార్లుగా విభజించడం జరిగిందని, ప్రతి సెక్టార్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు వీక్షించేందుకు భక్తుల పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు అన్నారు. గత సమావేశంలో జిల్లా కలెక్టర్ సూచించిన విధంగా ప్రత్యేక అధికారులు భక్తులు ఒక సెక్టార్ నుంచి వేరే సెక్టార్ కి వెళ్లకుండా పటిష్ట భారీకేట్లు ఏర్పాటు చేయాలని అలాగే భక్తులకు ఆన్లైన్ ద్వారా లాడ్జిలు బుక్ చేసుకునే విధంగా సౌకర్యం కల్పించడం జరిగిందని



అదేవిధంగా ఆన్లైన్ ద్వారా టికెట్లు విక్రయాలు చేపట్టాలని అన్నారు. సెక్టర్ లో విధుల నిర్వహణకు ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించడం జరుగుతుందని అలాగే ఇప్పటివరకు విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేస్తామని పట్టణంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పర్యవేక్షణకు 25 జోన్లుగా విభజించడం జరిగినందున దానికి సంబంధించిన అధికారులను కూడా కేటాయించడం జరిగిందని అన్నారు. అలాగే వచ్చే భక్తులకు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అసౌకర్యం కలగకుండా ముఖ్యంగా మజ్జిగ ప్యాకెట్లు, మంచినీటి సరఫరా విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, దాదాపు 200 మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయాలని మంచినీటి సరఫరా పర్యవేక్షణకు 30 మంది, మంచినీటి పరీక్షలు నిర్వహణకు 12 మంది సిబ్బందిని నియమించినందున ప్రతి సెక్టార్కు మంచినీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేయాలని అన్నారు. అలాగే వాహనాల పార్కింగ్ విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యంగా అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక వాహనాలను ఎస్టీమ్ గిరీష్ పరికరాలను సిద్ధంగా ఉంచాలని, అలాగే రిస్కుటీములను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. భక్తులు గోదారిలోకి వెళ్లకుండా పటిష్ట భారీ ఏర్పాటుతోపాటు నాటు పడవలను గజయితగాళ్లను సిద్ధంగా ఉండేలా సంబంధిత అధికారులు చూసుకోవాలని, అలాగే ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే స్వామివారు కళ్యాణ మండపానికి విచ్చేయుచున్నప్పుడు భక్తుల రద్దీ నియంత్రణకు మూడంచెల భద్రత ఏర్పాటు చేయాలని అందుకు పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, వంతెన పై వాహనాలు ఆగిపోతే తక్షణమే తరలించేందుకు వీలుగా క్రేన్లను సిద్ధంగా ఉంచాలని, 24 గంటలు పని చేయు విధంగా అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 20 బెడ్లను సిద్ధంగా ఉండేటట్లు చూడాలని, అలాగే ఐసియు వార్డు ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే కళ్యాణం పట్టాభిషేకం వీక్షించడానికి వచ్చే భక్తులకు వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తలంబ్రాల పంపిణీ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని గతం కంటే ఈసారి 60 చొప్పున తలంబ్రాలు, ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేసి తలంబ్రాలు అందరికీ అందే విధంగా చూడాలని, పోలీస్ సహకారంతో మొబైల్ తలంబ్రాల కౌంటర్లు కూడా ఏర్పాట్లు చేయాలని, దేవస్థానం ఈవో కి ఆదేశించారు. భక్తులకు సమగ్ర సమరచారము అందించేందుకు 25 సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిపిఆర్ఓ కు ఆదేశించారు. సంబంధిత అధికారులు సీతారామచంద్రస్వామి కళ్యాణము మరియు పట్టాభిషేకము అయిపోయే వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తో పాటు వివిధ శాఖల అధికారులు సిబ్బంది అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కల్యాణ వేడుకలు విజయవంతం అవ్వడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. పర్ణశాలలో కూడా జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం వేడుకలను కూడా సంబంధిత అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, పర్ణశాల వెళ్లే దారిలో తూరుబాక వద్ద బ్రిడ్జి పనులు నడుస్తున్నందున భక్తుల వాహనాలు వెళ్లే విధంగా తాత్కాలికంగా రోడ్డు సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో రమాదేవి, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, భద్రాచలం తాసిల్దార్ శ్రీనివాస్, ఇరిగేషన్ ఈ ఈ రాంప్రసాద్, వివిధ మండలాల తాసిల్దారులు, ఎంపీడీవోలు మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నర్సింగ్ వసతి గృహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 21 - ప్రభాతవార్త:



కొత్తగూడెంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల వసతి గృహాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వసతి గృహంలో విద్యార్థినిలకు అందిస్తున్న సదుపాయాల, వసతి గృహంలో ఉంటున్న వారి సంఖ్య గురించి హాస్టల్ వార్డెన్ మరియు అధికారులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలోని అన్ని గదులను, మరుగుదొడ్లను, కిచెన్, త్రాగునీటి సౌకర్యం తదితర అన్ని సదుపాయాల్ని కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొత్తం 140 మంది విద్యార్థులు కు కలిపి ఒకటే పెద్ద హాలు లో ఉండటం గమనించిన ఆయన గదులుగా పార్టీషన్ చేయాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహంలోని హాల్లో ఎండ వేడి అధికంగా ఉండటం గమనించిన కలెక్టర్ ధర్మకోల్ తో సీలింగ్ ఏర్పాటు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అన్ని గదులలో కూలర్లు రేపటిలోగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు త్రాగునీటి కొరకు ఫ్రిజ్ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వసతి గృహం చుట్టూ ప్రహరీ గోడను పరిశీలించిన కలెక్టర్ ఎత్తు తక్కువగా ఉండటానికి గమనించి, విద్యార్థినిల కు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రహరీ గోడ పైన అదనంగా షీట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వసతి గృహం లో విద్యార్థులు భద్రతకు గాను సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థినిలు ప్రశాంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించడానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు అన్ని కల్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనం, శుద్ధ జలం అందించాలని వార్డెన్ కు సూచించారు. వసతి గృహ నిర్వహణపై సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ఎటువంటిఅసౌకర్యం కలగకుండా చూడాలని సిబ్బందిని ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట వసతి గృహం వార్డెన్, సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మత సామరస్యాలకు ప్రతీక ఇఫ్తార్ విందు

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 21 - ప్రభాతవార్త:



పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయంలోని ముస్లిం ఉద్యోగులకు నిర్వహించిన ఇఫ్తార్ విందులో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు లాంటి కార్యక్రమాలు ప్రజలలో సోదర భావాన్ని పెంపొందిస్తాయన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. సాముహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. అనంతరం ఉద్యోగులు కలెక్టర్ కు కురాన్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, సిపిఓ సంజీవరావు, ఏపీ ఆర్వో అజ్గర్ హుస్సేన్ మరియు అన్ని శాఖల ముస్లిం ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



# తొలి రోజు పది పరీక్షలు ప్రశాంతం..

**- పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 21 - ప్రభాతవార్త:

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం పదవ తరగతి పరీక్షల ప్రారంభంలో భాగంగా తొలిరోజు కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని లిటిల్ బర్డ్స్ పాఠశాల మరియు పాల్వంచలోని కేటీపీఎస్ కాలనీలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆకస్మికంగా తనిఖీ





చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఏర్పాటుచేసిన వసతులను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష రాసే తరగతులను, సీసీ కెమెరాలు అమరిక, పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం, త్రాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు మరియు విద్యార్థులు కూర్చుని పరీక్ష రాసేందుకు వీలుగా ఏర్పాటు చేసిన బెంచీలను గమనించి, అధికారులకు పలు సూచనలు చేశారు. పరిక్షా కేంద్రాల చుట్టూ ప్రహరీ గోడలు సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలను శుభ్రంగా ఉంచుకోవాలని చిత్తు కాగితాలు లేకుండా, విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నిబంధన ప్రకారం వసతులు కల్పించాలని ఆదేశించారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లకు లోను కాకుండా పరీక్షలు మంచిగా రాయాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా వ్యాప్తంగా మొదటిరోజు ఉదయం 9:30 గంటల నుండి ప్రారంభమైన పరీక్షలు మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరిగాయని, జిల్లావ్యాప్తంగా 12,269 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, 99 హాజరు నమోదు అయిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాలకు విద్యార్థులందరూ సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారని, తొలి రోజు విద్యార్థులందరూ ప్రశాంతంగా పరీక్షలు రాశారని తెలిపారు. తల్లిదండ్రులు విద్యార్థులు ఒత్తిడికి గురు కాకుండా వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పరీక్ష కేంద్ర సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరు, ఖమ్మం రూరల్

# శ్రీరామనవమి ఏర్పాట్లు విజయవంతం చేయాలి

**అధికారులకు కేటాయించిన పనులను పకడ్బందీగా నిర్వహించాలి**

**వేసవి దృష్ట్యా మజ్జిగ ప్యాకెట్లు, మంచినీటి సరఫరా విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**

**వంతెన పై క్రేన్లను సిద్ధంగా ఉంచాలి**

**భక్తులు గోదారిలోకి వెళ్లకుండా పటిష్ట భారీ ఏర్పాటు చేయాలి**

**నాటు పడవలను, గజయితగాళ్లను సిద్ధంగా ఉంచాలి**

**24 గంటలు వైద్యసేవలు అందించాలి**

**పోలీసుల సహకారంతో మొబైల్ తలంబ్రాల కౌంటర్లు కూడా ఏర్పాట్లు చేయాలి**

**అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తప్పవు**

**భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు**



**భద్రాచలం, ప్రభాతవార్త :**

శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం మరియు మహా పట్టాభిషేకం మహోత్సవాలు తిలకించ దానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తమకు అప్పగించిన పనులను ఈనెల 31 వరకు సంబంధిత అధికారులు దిగ్విజ యంగా పూర్తి చేసి తమకు కేటాయించిన విధుల ను పగడ్బందీగా నిర్వహించాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవా రం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరములో వచ్చేనెల 06 మరియు 07 తేదీలలో జరిగే శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవాలకు చేపట్టవలసిన కార్యాచరణపై జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సంబంధిత అధికారులతో డివిజన్ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా అధికారులకు ఆదేశించిన మేరకు కళ్యాణ జరుగు మిథిలా స్టేడియంలో కళ్యాణ మండపాన్ని 24 సెక్టార్లుగా విభజించడం జరిగిందని, ప్రతి సెక్టార్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు వీక్షించేందుకు భక్తుల పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు అన్నారు. గత సమావేశంలో జిల్లా కలెక్టర్ సూచించిన విధంగా ప్రత్యేక అధికారులు భక్తులు ఒక సెక్టార్ నుంచి వేరే సెక్టార్ కి వెళ్లకుండా పటిష్ట భారీకేట్లు ఏర్పాటు చేయాలని అలాగే భక్తులకు ఆన్లైన్ ద్వారా లాడ్జిలు బుక్ చేసుకునే విధంగా సౌకర్యం కల్పించడం జరిగిందని అదేవిధంగా ఆన్లైన్ ద్వారా టికెట్లు విక్రయాలు చేపట్టాలని అన్నారు. సెక్టర్ లో విధుల నిర్వహణకు ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించడం జరుగుతుందని అలాగే ఇప్పటివరకు విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేస్తామని పట్టణంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పర్యవేక్షణకు 25 జోన్లుగా విభజించడం జరిగినందున దానికి సంబంధించిన అధికారులను కూడా కేటాయించడం జరిగిందని అన్నారు. అలాగే వచ్చే భక్తులకు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అసౌకర్యం కలగకుండా ముఖ్యంగా మజ్జిగ ప్యాకెట్లు, మంచినీటి సరఫరా విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, దాదాపు 200 మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయాలని మంచినీటి సరఫరా పర్యవేక్షణకు 30 మంది, మంచినీటి పరీక్షలు నిర్వహణకు 12 మంది సిబ్బందిని నియమించినందున ప్రతి సెక్టార్కు మంచినీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేయాలని అన్నారు. అలాగే వాహనాల పార్కింగ్ విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యంగా అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక వాహనాలను ఎస్టీమ్ గిరీష్ పరికరాలను సిద్ధంగా ఉంచాలని, అలాగే రిస్కుటీములను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. భక్తులు గోదారిలోకి వెళ్లకుండా పటిష్ట భారీ ఏర్పాటుతోపాటు నాటు పడవలను గజయితగాళ్లను సిద్ధంగా ఉండేలా సంబంధిత అధికారులు చూసుకోవాలని, అలాగే ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే స్వామివారు కళ్యాణ మండపానికి విచ్చేయుచున్నప్పుడు భక్తుల రద్దీ నియంత్రణకు మూడంచెల భద్రత ఏర్పాటు చేయాలని అందుకు పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, వంతెన పై వాహనాలు ఆగిపోతే తక్షణమే తరలించేందుకు వీలుగా క్రేన్లను సిద్ధంగా ఉంచాలని, 24 గంటలు పని చేయు విధంగా అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 20 బెడ్లను సిద్ధంగా ఉండేటట్లు చూడాలని, అలాగే ఐసియు వార్డు ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే కళ్యాణం పట్టాభిషేకం వీక్షించడానికి వచ్చే భక్తులకు వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తలంబ్రాల పంపిణీ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని గతం కంటే ఈసారి 60 చొప్పున తలంబ్రాలు, ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేసి తలంబ్రాలు అందరికీ అందే విధంగా చూడాలని, పోలీస్ సహకారంతో మొబైల్ తలంబ్రాల కౌంటర్లు కూడా ఏర్పాట్లు చేయాలని, దేవస్థానం ఈవో కి ఆదేశించారు. భక్తులకు సమగ్ర సమరచారము అందించేందుకు 25 సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిపిఆర్ఓ కు ఆదేశించారు. సంబంధిత అధికారులు సీతారామచంద్రస్వామి కళ్యాణము మరియు పట్టాభిషేకము అయిపోయే వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తో పాటు వివిధ శాఖల అధికారులు సిబ్బంది అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కల్యాణ వేడుకలు విజయవంతం అవ్వడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. పర్ణశాలలో కూడా జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం వేడుకలను కూడా సంబంధిత అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, పర్ణశాల వెళ్లే దారిలో తూరుబాక వద్ద బ్రిడ్జి పనులు నడుస్తున్నందున భక్తుల వాహనాలు వెళ్లే విధంగా తాత్కాలికంగా రోడ్డు సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో రమాదేవి, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, భద్రాచలం తాసిల్దార్ శ్రీనివాస్, ఇరిగేషన్ ఈ ఈ రాంప్రసాద్, వివిధ మండలాల తాసిల్దారులు, ఎంపీడీవోలు మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం నగరంలో కోతుల పట్టివేత

## అటవీ ప్రాంతానికి తరలింపు

**ఖమ్మం కార్పొరేషన్ మార్చి 21 ప్రభాతవార్త**

ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 60 డివిజన్లలో పట్టుబడిన 247 కోతులను శుక్ర వారం ఇల్లందు అటవీ చెక్‌పోస్టుకు విజయవంతంగా తరలించడం జరిగింది. నగర పరిసరాల్లో కోతుల వల్ల ప్రజలకు కలిగే అసౌకర్యాన్ని తొలగిస్తూ, వాటిని సహజ వాతావరణానికి అనువైన అటవీ ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ చర్యల ద్వారా నగరంలోని ప్రజలకు భద్రత కల్పించడంతో పాటు, వన్యప్రాణులను సహజ నివాసాల్లో సంరక్షించేందుకు అవకాశం కల్పించబడింది.

# స్వచ్ఛ సర్వేక్షణ, ట్రేడ్ లైసెన్స్, ప్రాపర్టీ టాక్స్‌పై సమీక్ష

**ఖమ్మం కార్పొరేషన్ మార్చి 21 ప్రభాతవార్త**



ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ గారు, సానిటరీ సూపర్వైజర్ సానిటరీ సూపర్వైజర్లు, సానిటరీ జవాన్సు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 60 మంది సానిటరీ జవాన్లు తమ తమ డివిజన్లలో కమర్షియల్ షాపింగ్ మాల్స్, దేవాలయాలు, మసీదులు, చర్చిలు వంటి జన సముదాయం ఉన్న ప్రాంతాలకు వెళ్లి స్వచ్ఛ సర్వేక్షణ ఫీడ్బ్యాక్ సేకరించాలని అధికారులకు సూచించారు. అదనంగా, ట్రేడ్ లైసెన్స్ కలెక్షన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలనీ, ఇంతకుముందు లైసెన్స్ తీసుకున్న వారు రెన్యువల్ చేసుకున్నారా లేదా అనే విషయాన్ని జవాన్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు కలిసి సమీక్షించాలని ఆదేశించారు. ప్రాపర్టీ టాక్స్ వసూలు విషయంలో కూడా సానిటరీ జవాన్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు బిల్ కలెక్టర్లకు తోడుగా ఉండి సహకరించాలని స్పష్టం చేశారు. ఈ సూచనలను పాటించకపోతే, స్వచ్ఛ సర్వేక్షణ ఫీడ్బ్యాక్ తీసుకోని, ట్రేడ్ లైసెన్స్ కలెక్షన్ చేయని, ప్రాపర్టీ టాక్స్ వసూళ్లలో నిరక్ష్యం వహించిన అధికారులపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంకా, ఈ నెల 30వ తేదీ వరకు ఎవరికీ సెలవులు మంజూరు చేయబడవని, ఎవరూ సెలవు పెట్టకూడదని అధికారులకు

# ప్రాంగణ నియామకాల్లో 46 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 21, ప్రభాతవార్త:**




ప్రముఖ అంతర్జాతీయ వాహన రంగ సంస్థ రెనాల్ట్ నిస్సాన్‌కి తమ కళాశాలకు చెందిన 46 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శుక్రవారం కళాశాల ఆవరణలో జరిగిన ప్రాంగణ నియామకాలలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ పెరుగుతున్న ప్రమాణాల దృష్ట్యా వాహన రంగంలో రానున్న రోజులలో మరింత ఆదరణ ఉంది అని కృష్ణ తెలిపారు. అత్యంత వేగంగా విస్తరిస్తున్న రంగాలలో వాహన రంగం ముందుంటుందని గుర్తు చేశారు. ఎంపికైన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని ఆశించారు. రెనాల్ట్ నిస్సాన్ వంటి అంతర్జాతీయ సంస్థలలో తమ విద్యార్థులు ఎంపిక అవ్వడం హర్షించ తగ్గ విషయం అని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. కేవలం సాఫ్ట్వేర్ రంగంలోనే కాకుండా ఇతర కోర్ రంగాల వైపు కూడా యువత దృష్టి సారించాలని తద్వారా సమాజంలో సమతుల్యత పాటించగలమని తెలిపారు. పరీక్షలో 46 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక అయినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఇతర సదుపాలతో పాటు వార్షిక ఆధాయంగా 3.0 లక్షలు అందుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ టాలెంట్ ప్రో హెచ్.ఆర్ ఎగ్జిక్యూటివ్స్ యమ్. ప్రకాష్, ఐ. ఫైజాన్ , కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, జె. రవీంద్రబాబు, యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం

**- 856 మంది విద్యార్థులకు గాను 856 మంది హాజరు**



**మణుగూరు, ప్రభాతవార్త, 21ః**

మణుగూరు మండల కేంద్రంలో శుక్రవారం పది పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలో 5 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 856 మంది విద్యార్థులు ఉండగా 856 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అయ్యారు. మణుగూరు డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి పర్యవేక్షణలో సీఐ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్సైలు ప్రసాద్, రంజిత్‌లు పరీక్ష కేంద్రాలు సందర్శించి విద్యార్థులకు కల్పించిన ఏర్పాట్లు పరిశీలించారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంది.

## గోదావరి నీళ్లు మంత్రుల ప్రయోజనాలకే తరలింపు

**- పినపాక నియోజకవర్గానికి సాగునీరు, తాగునీరు కరువు**

**- పట్టించుకోని శాసనసభ్యులు**

**- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య**

**మణుగూరు, ప్రభాతవార్త, 21 ః**

గోదావరి నీటిని సీతారామాప్రాజెక్టు ద్వారా జిల్లా మంత్రుల ప్రయోజనాల కోసమే తరలించుకు పోతున్నారని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు సీపీఎం కార్యాలయం శ్రామికభవన్‌లో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గోదావరి నీటిని మంత్రులు తరలించుకొని పోతుంటే స్థానిక శాసనసభ్యులు బాధ్యతారాహిత్యంగా ఉన్నారని కనీసం ప్రశ్నించలేదని అన్నారు. పక్కనే గోదావరి ఉన్నా సాగునీరు, తాగునీరు లేక పినపాక నియోజకవర్గ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మిషన్‌భగీరథ నీరు ప్రజలకు సక్రమంగా అందడంలేదని, మంచినీటి సమస్యలతో ప్రజల గొంతు ఎండుతుందన్నారు. భద్రాద్రి పవర్‌ప్లాంటు నుంచి వెలువడే బూడిద, విషపూరితమైన వాయువుల కారణంగా గాలి కాలుష్యమవుతుందని, ప్రజలు ఊపిరితిత్తుల జబ్బులతో బాధపడుతున్నారన్నారు. పినపాక, కరకగూడెం మండలాలను




సస్యశ్యామలం చేసే పులుసుబొంత ప్రాజెక్టు నిర్మాణం ఎందుకు ముందుకు సాగడంలేదని ఆయన ప్రశ్నించారు. పంటపొలాలకు నీళ్ల లేక ఎండిపోతున్నాయని, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అన్నిసమస్యలపై స్థానిక శాసనసభ్యులు దృష్టిపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం సీనియర్ నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు, మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, కార్యవర్గ సభ్యులు దామల్ల వెంకన్న, పిట్టల నాగమణి, కోంద్రు గౌరి, కుంజా రాజు, ఆల్లె సుధాకర్, పల్లపు నాగేశ్వరరావు, ఉప్పుతల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## లోకల్ లారీలకు కోల్‌లోడింగ్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి

**-సింగరేణి సీఎండీని కలిసిన ఎమ్మెల్యే పాయం**



**మణుగూరు, ప్రభాతవార్త, 21ః**

సింగరేణి సంస్థ సీఅండ్ఎండీ ఎన్. బలరాంను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం హైదరాబాద్‌లో కలిసి మణుగూరు ఏరియాలో లోకల్ లారీలకు కోల్ లోడింగ్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మణుగూరు లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పడి సుమారు 21ఏళ్లు అవుతుందని, మొదట్లో 780లారీలు, 425మంది ఓనర్లు ఉన్నారని, ప్రస్తుతం 231 మంది ఓనర్లు, 380లారీలు ఉన్నాయని, లోకల్ లారీలకు బొగ్గులోడింగ్ పూర్తిగా తగ్గించడంతో అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,లోకల్ లారీలకు బొగ్గు లోడింగ్ ఇచ్చే అవకాశం కల్పించాలని సింగరేణి సంస్థ సీఎండీని కోరినట్లు ఎమ్మెల్యే పాయం తెలిపారు. తక్షణమే స్పందించిన సింగరేణి సీఅండ్ఎండీ వెంటనే మణుగూరు ఏరియా జీఎంతో ఫోన్లో మాట్లాడి లారీలకు బొగ్గులోడింగ్ పెంచాలని సూచించినట్లు, సమస్యను పరిష్కరించేలా కృషిచేస్తానని హామీనిచ్చారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.బాలసత్యనారాయణ, సెక్రెటరీ మేరెడ్డి సురేందర్‌రెడ్డి, పొలమూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయంశాఖ రైతులకు అవగాహన

**మణుగూరు, ప్రభాతవార్త, 21ః**



మణుగూరు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని కమలాపురం, చిన్నరాయిగూడెం గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మండల వ్యవసాయం విస్తరణ అధికారి కొమరం లక్ష్మణ్‌రావు రైతలకు నీటి సంరక్షణ, మునగపంట సాగు,వ్యవసాయ యాంత్రీకరణ పథకం తదితర అంశాలపైన రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు మడకం సీతారాములు, మునిగెల భిక్షం, శ్యామల రామచంద్రు, తెల్లం ధర్మ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిపల్లిలో మలేరియా సర్వేలైన్స్

**మణుగూరు, ప్రభాతవార్త, 21 ః**



మణుగూరు మండల పరిధిలోని వలస ఆదివాసీ గిరిజన గ్రామమైన పెద్దిపల్లిలో మణుగూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది మలేరియా సర్వేలైన్స్ కోసం శుక్రవారం ప్రత్యేక సందర్శనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతిఇంటిని సందర్శించి మలేరియా అనుమానితుల నుంచి రక్తనమూనాలు సేకరించినట్లు ఆరోగ్యకేంద్రం సిబ్బంది ఒక ప్రకటనలో తెలిపారు. వలసవచ్చిన ప్రతిఒక్కరి నుంచి ఎప్పటికప్పుడు రక్తనమూనాలు సేకరించాలని ఆశాకార్యకర్తకు సూచించిన అధికారులు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధింత బాధితులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అదించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాంప్రసాద్, కృష్ణ, శైలజ, వెంకటమ్మ, రోజా తదితరులు పాల్గొన్నారు.




## శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించిన తహసిల్దార్ నరేష్

**పినపాక ప్రభాతవార్త, మార్చి 21:**



మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్స్,బ్యూటీ పార్లర్ శిక్షణను అందించడం అభినందనీయమని తహసిల్దార్ అద్దంకి నరేష్,ఎంపిడివో సునీల్ కుమార్ అన్నారు.ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో మహిళలకు టైలరింగ్, బ్యూటీపార్లర్ నిర్వహణలో ఉచిత శిక్షణ కేంద్రాన్ని తాసిల్దార్ అద్దంకి నరేష్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మేము సైతం ట్రస్ట్ చైర్మన్ దోసపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు అందజేయబడతాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంది సుబ్బారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీను, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతి, స్థానికులు పల్లవి, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

**- ముఖ్య అతిథులుగా అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 21:**

మండలంలోని తుమ్మలచెరువు, వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య,నెల్లిపాక సొసైటీ చైర్మన్ తుక్కని మధుసూదన్ రెడ్డి.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం కోసం, వ్యక్తుల మధ్య స్నేహం పెంపొందించేలా దోహదపడతాయని తుమ్మలచెరువు కాంగ్రెస్ పార్టీ యూత్ ఆధ్వర్యంలో ఈ టోర్నీ నిర్ణయించడం చాలా సంతోషంగా ఉందని ఇలాంటి క్రీడా, క్రీడాకారులను ముందుకు తీసుకు వెళ్ళడంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా తోడు ఉంటుందని క్రీడలో గెలుపు ఓటములు సహజమని ప్రతి ఒక్కరూ వీటిని స్ఫూర్తి గా తీసుకొని ముందుకు సాగాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల రవి, తూము వీర రాఘవులు, కొండబత్తుల ఉపేందర్,గుర్రం చెన్నయ్య,బరాసు సంపత్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్, కోలా శశికాంత్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శం

**- నిరుద్యోగ సమస్యపై, మతోన్మాద పాసిస్ట్ విధానాలకి వ్యతిరేకంగా పోరాడుదాం**

**- భగత్ సింగ్, రాజ గురు, సుఖ దేవ్‌ల 94వ వర్ధంతి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో కాగడాల ప్రదర్శనలు, సభలు జరుపండి**

**- పివైఎల్ టేకులపల్లి మండల కార్యదర్శి తోటకూరి సతీష్**




టేకులపల్లి, మార్చి 21, ప్రభాతవార్త:

రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించి, నాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా,పరాయి పాలనను ఎదిరిస్తూ నవ యవ్వన ప్రాయం లోనే దేశ స్వాతంత్ర్య, సమానత్వం కోసం నవ్వుతు ఉరికంభం ఎక్కి ఉరితాడును ముద్దాడి తమ అమూల్యమైన ప్రాణాలని తృణా ప్రాయంగా దేశం కోసం అర్పించిన విప్లవకారులు భగత్ సింగ్, రాజగురు, సుఖ దేవ్ ల 94 వ వర్ధంతి సందర్భంగా టేకులపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో విస్తృతంగా సభలు, కాగడాల ప్రదర్శనలు నిర్వహించాలని యువతరానికి పిలుపునిచ్చారు.ప్రగతిశీల యువజన సంఘం(పి వై ఎల్) టేకులపల్లి మండల కమిటీ సమావేశం కొడేం. రవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో టేకులపల్లి మండల కార్యదర్శి తోటకూరి. సతీష్, మాట్లాడుతూ పి వై ఎల్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా టేకులపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో కాగడాలు, కొవ్వొత్తులతో ప్రదర్శనలు, గ్రూప్, కార్నర్ మీటింగ్ లు నిర్వహించాలని తెలిపారు. ..మార్చి 23వ తేదీన టేకులపల్లి లో భగత్ సింగ్, రాజ్ గురువు, సుఖ దేవ్ వర్ధంతి సందర్భంగా కాగడాల ప్రదర్శన నిర్వహిస్తున్నామని యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.నేడు కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల మధ్య కులమతాల పేరుతో మంటలు రాజేస్తూ దేశాన్ని విచ్ఛిన్నం చేసి అశాంతి నెలకొల్పడానికి కుట్రలు చేస్తుందని, మణిపూర్ ర్నాష్ట్రలో మతం పేరుతో మంటలు పెట్టి రాష్టాన్ని రావణ కాష్టం గా మార్చివేసిందని విమర్శించారు. ఒక సంవత్సర కాలంలో కోటి ఉద్యోగ అవకాశలు కల్పిస్తామని చెప్పి నేడు ఉన్న ఉద్యోగానికి రక్షణ లేకుండా చేసిందని, ఉద్యోగం రాక నిరుద్యోగులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని, నిరుద్యోగుల సమస్యను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఆవేదన చెందారు. దేశ ప్రగతిలో యువతని భాగస్వామ్యం చేసుకోవలసిన పాలక ప్రభుత్వాలు,నేడు డ్రగ్స్, పబ్స్,గంజాయి, మత్తు పదర్థాలతో యువ శక్తిని నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. పెట్టుబడి దేశాల ఆధిపత్య పోరాటం లో భాగంగా మూడవ ప్రపంచం యుద్ధం వచ్చే సూచనలు ఉన్నాయని, కొత్తగా ఎన్నికైన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత నిరుద్యోగ యువతని లక్షియం చేసుకొని సంకెళ్లు వేసి దేశానికి తీసుకొచ్చి వదిలేస్తుంటే భారత ప్రధాని మోడీ ఎందుకు మోనంగా ఉన్నాడో యువత ఆలోచన చేయాలనీ కోరారు. భగత్ సింగ్, రాజగురు, సుఖ దేవ్ ఇచ్చిన స్ఫూర్తితో పోరాడాలని యువతరానికి పిలుపునిచ్చారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

**- పివైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ళ రమేష్**

గుండాల, మార్చ్ 21 ప్రభాతవార్త :



దేశ స్వాతంత్రం కోసం, అణిచివేత, దోపిడి, దౌర్జన్యాలకు, సామ్రాజ్యానికి వ్యతిరేకంగా నిరంతర పోరాట స్ఫూర్తితో సాగిన భగత్ సింగ్, రాజగురు, సుఖదేవుల94వ వర్ధంతి సభలు ప్రతి గ్రామ గ్రామాన వాడవాడన నిర్వహించాలని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ళ రమేష్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు చింత నరసింహారావు, పర్శక రవి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకర్ల సమావేశం వారు పాల్గొని మాట్లాడుతూ భగత్ సింగ్, రాజగురు, సుఖదేవుల 94 వ వర్ధంతి సందర్భంగా జిల్లా పరిధిలోని ప్రతి గ్రామంలో వాడవాడలా భగత్ సింగ్ వర్ధంతి సభలు విస్తృతంగా నిర్వహించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రపంచ స్థాయిలో చేగువేరా, ఫైడల్ కాస్ట్రో లాంటి విప్లవ వీరులు అమెరికన్ సామ్రాజ్యవాదుల కబంధహస్తాల్లో అమరులయ్యారని అదే కోవలో భారత ఉపఖండంలో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చేతిలో ఉరి తీయబడి నారని భగత్ సింగ్ తన సహచరులు కలలుగన్న సార్వభౌమాధికారం, లౌకికవాదం, సోషలిజం కోసం పోరాడుతున్న ఎందరికో గొప్ప స్ఫూర్తినిస్తుందని వారు అన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం కుహానా దేశభక్తిని బట్టబయలు చేస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అమెరికాలో నివసిస్తున్న భారత ప్రజలపై అనుసరించే దుశ్చర్యలకు వ్యతిరేకంగా, భగత్ సింగ్ స్ఫూర్తితో అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతి సభలు నిర్వహించాలని విద్యార్థి, యువకులకు వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పి వై ఎల్ జిల్లా నాయకులు నోముల భానుచందర్, వాంకుడోత్ మోతిలాల్, ముసలి సతీస్, ఆటిక్కం శేఖర్, రావూరి ఉపేందర్, తాటి రమేష్, బర్ల రామకృష్ణ, తోటకూర సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక లక్ష్యాన్ని అధిగమించిన ఏరియా

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



బొగ్గు ఉత్పత్తి లో 202425 ఆర్థిక సంవత్సరమునకు ఇల్లందు ఏరియా కు కేటాయించిన 41.30 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి ని 11 రోజుల ముందుగానే అధిగమించామని ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ వి కృష్ణయ్య ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేది.21.03.2025 నాటికీ, ఇల్లందు ఏరియా కు 202425 వార్షిక సంవత్సరానికి కేటాయించిన దాని కంటె ఎక్కువగా ఈరోజు నాటికి 41.35 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించి 100.12 శాతం తో అన్ని ఏరియాల కంటే 11 రోజుల ముందుగానే బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించి ఇల్లందు ఏరియా ప్రథమ స్థానంలో నిలువడం జరిగిందని తెలిపారు. ఈ లక్ష్య సాధనకు ఉద్యోగులు నిబద్ధతతో కూడిన పని సంస్క ృతిని అలవర్చుకొని అంకిత భావంతో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతకు పాటు పడటంతోనే సాధ్యమైందని, రక్షణతో పనిచేసి ఉత్పత్తి లక్ష్యాలు సాధించడంలో ఇల్లందు ఏరియా సింగరేణి ఉద్యోగులకు ఒక ప్రత్యేక స్థానం ఉందని, అందుకు గాను ప్రతి సంవత్సరం సాధిస్తు సరికొత్త రికార్డుల పరంపరను సాగిస్తుందని, భవిష్యత్తులోను ఇల్లందు ఏరియా మరెన్నో రికార్డులు సాధించేందుకు కృషి చేయాలని, సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్నియ సాధించినందుకు గాను అధికారులకు, సూపర్వైజర్లుకు, అధికారుల సంఘానికి, యూనియన్ నాయకులకు, ఉద్యోగులకు అభినందనలు తెలిపారు.

## హమాలి మిల్ వర్కర్ల విలీన సభను జయప్రదం చేయండి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

మార్చి 25న హైదరాబాదులో జరుగు ఐఎఫ్టియు అనుబంధం తెలంగాణ ప్రగతిశీల హమాలీ మిల్ వర్కర్స్ ఫెడరేషన్,తెలంగాణ హమాలీ మిల్ వర్కర్స్ యూనియన్ ల విలీన సభను జయప్రదం చేయాలని హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ముకుందపురం ఏరియాలో హమాలీ కార్మికులతో నిర్వహించిన ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిత్యం బరువులు మోసే హమాలీ కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, 50 సంవత్సరాల వయసు దాటిన హమాలీలకు నెలకు 6000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో హమాలి ఫెడరేషన్ జిల్లా నాయకులు తొండల సర్వయ్య, అయిలు ఉప్పలయ్య, జానీ,అశోక్,శ్రీను, నరేష్,చంటి తదితరులు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## రాయల సుభాష్ చంద్రబోస్ ఆలోచన విధానం నుండి మాస్ లైన్ ఆవిర్భావం

ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:



రాయల సుభాష్ చంద్రబోస్ ఆలోచనలతో మాస్ లైన్ ఆవిర్భవించింద ని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు శుక్రవారం తుంట బాలు తండా గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు మండల స్థాయి జనరల్ బాడీ కామ్రేడ్ అజ్మీర్ ఆ బిచ్చ అధ్యక్షతన జరిగింది. ఈ జనరల్ బాడీకి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, గుర్రం అచ్చయ్య లు పాల్గొని మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పిడివాదం, అవకాశవాదం, అతివాదం ,అరాచకవాదంతో రాజీలేని పోరాటం, 2012 నుండి అంతరంగిక పోరాటం చేసి విసిగిపోయిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) తన ఆలోచన విధానం నుంచి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) ఆవిర్భవించిందని వారు అన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ శూన్యం నుంచి ఉద్భవించలేదని అనేక సంవత్సరాల పాటు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీలో కామ్రేడ్ రవన్న డీవీకే కామ్రేడ్ వేములపల్లి వెంకట్రామయ్య (వి.వి) గారు కొనసాగించిన అంతరంగిక పోరాట ఫలితంగా సిపిఐ ఎంఎల్ ప్రజాబంథా ఆవిర్భవించింది. నేడు వారు చేసిన కొన్ని సంవత్సరాల ఆంతరంగిక పోరాట చరిత్రను తొక్కి పట్టి కామ్రేడ్ రవన్న ను సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాజకీయ వారసుడుగా ప్రపంచానికి చూపించే ప్రయత్నం, కుట్ర జరుగుతుందని దీనిపట్ల ప్రజాపంథా పార్టీ శ్రేణులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు హెచ్చరించారు. కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న )మారిన దేశ ,రాష్ట్ర రాజకీయాల పరిస్థితులను సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మహాసభలో చర్చించారు. ఆ చర్చల సందర్భంగా న్యూ డెమోక్రసీ మీరు రివిజినిస్టులని, మితవాదులు అని ముద్ర వేసిన నేతలు(కామ్రేడ్ రవన్న డీవీకే వివి) నేడు తమ రాజకీయాల వారసులమని చెప్పుకోవడం వారి దివాళి కోరుతనానికి నిదర్శనం అన్నారు. నేడు దేశంలో విప్లవ పార్టీలు సిపిఐ ఎంఎల్ ప్రజాపంద లైన్ ను బలపరుస్తూ చర్చిస్తున్న సందర్భంలో గత్యంతరం లేని పరిస్థితుల్లో న్యూ డెమోక్రసీ పార్టీ నాయకత్వం వారి శ్రేణులను నిలబెట్టుకోవడం కోసం కామ్రేడ్ రవన్న మన వారసుడని ప్రచారం చేస్తున్నా రాణి వారన్నారు. న్యూ డెమోక్రసీ పార్టీ వారి పందాలు అనుసరిస్తే వారు ఎంచుకున్న లైన్ ను తూచా తప్పకుండా అమలు చేస్తే జనశక్తి ప్రతిఘటన ప్రజా ప్రతిఘటన లాగా కనుమరు గౌతాయని, ఇది గ్రహించిన నాయకత్వం రవన్న ఎత్తుకొని రవన్న మా వాడిని చెప్పుకుంటూ ఊరేగుతున్నారని దుయ్యబట్టారు. నేటికీ ఇంకెప్పటికైనా కామ్రేడ్ రవన్న చూపించిన మార్గంలో ఎవరైనా పయనించాల్సిందేనని వీరు కూడా అదే మార్గంలో పయనిస్తారని వారు అన్నారు. ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే కామ్రేడ్ రవన్న విధానాన్ని పునికి పుచ్చుకొని ప్రజాపంథా మార్గంలో విప్లవ ఉద్యమ నిర్మాణానికి పూనుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి నాయని రాజు, డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్, మండల కార్యదర్శి పూణేం కుమార్, జిల్లా నాయకులు బుర్ర వెంకన్న.సావిత్రి . ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్ ,పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు ధరావత్ దేవా, పి వై ఎల్ మండల కార్యదర్శి ఎలుగు శాంతారావు, మాస్ లైన్ మండల నాయకులు వాంకుడోత్ శంకర్ , కోరం ముత్తక్క, బుర్ర రాఘవులు, బద్రు, అజ్మీర రాంజీ, ఇస్లావత్ కోటేష్, వీరన్న, ధర్మన్న, బండారి సత్యం, తులసి, చార్లీ, బాధావత్ రమేష్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన టెన్త్ పరీక్షలు

## - పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట చర్యలు

అశ్వారావుపేట రూరల్, మార్చి 21 (ప్రభాతవార్త):



10వ తరగతి వార్షిక పరీక్షలు అశ్వారావుపేట మండలంలో శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. అశ్వారావుపేట మండలంలోని సున్నంబట్టి ఆశ్రమ గురుకుల పాఠశాల, అశ్వారావుపేట జిల్లా పరిషత్ బాలుర పాఠశాల, అశ్వారావుపేట జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల వద్దకు గంట ముందే విద్యార్థిని, విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. కాగా కేంద్రాల వద్ద విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు. కాగా తొలిరోజు జరిగిన తెలుగు పరీక్షకు మూడు కేంద్రాలను కలుపుకొని 596 మంది విద్యార్థులకు గాను 591 మంది హాజరై పరీక్ష వ్రాయడం జరిగింది. ఐదుగురు గైర్హాజరు అయ్యారు. ఇదిలా ఉండగా పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తును ఎస్ఐ యయాతి పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. పరీక్షా కేంద్రానికి చుట్టుపక్కల ప్రాంతాలలో జిరాక్స్ షాప్స్ ను మూసివేయించారు.

# పూసుకుంట అటవిలో బ్రిడ్జి పనులను పరిశీలించిన మాజీ జడ్పీటిసి



దమ్మపేట రూరల్, మార్చి21, (ప్రభాతవార్త :

పూసుకుంట ఆటవిక గిరిజనుల చిరకాల కల ఉగాది నాటితో నెరవేరబోతుందా...? అంటే అవుననే చెప్పాలి. గత కొంతకాలంగా ఎందరో ప్రజా ప్రతినిధులు , అధికారులు, జిల్లా కలక్టర్లు, మంత్రులు సైతం మండల కేంద్రానికి దాదాపుగా 40 కిమీ దూరంలో , చిట్టడవిలో ఉన్న పూసుకుంట గ్రామానికి రావడం, గిరిజనులతో మాట్లాడి వెళ్ళడం జరిగిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. చివరకు గత మూడేళ్ళ క్రిందట అప్పటి గవర్నర్ తమిళసై సౌందర్యరాజన్ ఈ ప్రాంతానికి వచ్చి గిరిజనులతో నేరుగా మాట్లాడి వెళ్ళారు. ఆనాడు ఈ ప్రాంతానికి కావలసిన కనీస సౌకర్యాలు ఐనటువంటి రహదారి మార్గాన్ని గిరిజనులు కోరారు. వెంటనే మంజూరు చేపిస్తామంటూ చెప్పి ఆ తర్వాత అడ్రస్ లేరనే విషయం అందరికీ తెలిసిందే. ఈ ప్రాంత మంత్రి ఐనటువంటి వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో నేడు రహదారి పనులు ప్రారంభమయ్యాయి. దానిలో భాగంగానే దాదాపుగా 4కోట్ల వ్యయంతో నిర్మించనున్న బ్రిడ్జి పనులు ఇప్పటికే దాదాపుగా వేగవంతం పుంజుకొని ముందుకు సాగుతున్నాయి. ఈ క్రమంలోనే మండల మాజీ జడ్పీటిసి, తుమ్మల అనుచరుడు పైడి వెంకటేశ్వరరావు తన సహచర మిత్రబృందంతో శుక్రవారం ఆ ప్రాంతానికి వెళ్ళి బ్రిడ్జి పనులను పరిశీలించారు. నాణ్యతలో ఎక్కడా రాజీ లేకుండా, స్థానికంగా ఉన్న మంత్రికి మాటరాకుండా పనులను సక్రమ పద్ధతిలో చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ కు హుకుం జారీ చేశారు. ఉగాదినాటికి మూడు బ్రిడ్జి పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంచుతామని కాంట్రాక్టర్ తెలపడంతో సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొయ్యల అచ్యుతరావు, కాసాని ప్రసాద్, ప్రభాకర్,తదితరులు ఉన్నారు.

# మధ్యాహ్నభోజన కార్మికులకు రూ.10వేల వేతనం పెంచాలి



అశ్వారావుపేట రూరల్, మార్చి 21 (ప్రభాతవార్త):

మధ్యాహ్నభోజన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు రూ.10వేల వేతనం పెంచాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. శుక్రవారం కార్మికుల సమస్యలపై ఎంఇఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ వేతనాలు పెంచాలని దశల వారీగా ఆందోళన నిర్వహించినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో వంట కార్మికుల ప్రస్తావనే తీసుకురాలేదన్నారు. ఈ క్రమంలో ఈనెల 24న మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలపై హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేసుపాక నర్సింహారావు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తలను ప్రభుత్వం గుర్తించాలి

దమ్మపేట, మార్చి 21 (ప్రభాతవార్త:



ఆశా కార్యకర్తలను ప్రభుత్వం గుర్తించి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. ఆశాకార్యర్తల సమస్యలపై శుక్రవారం దమ్మపేట,పట్వారిగూడెం పిహెచ్సిల ముందు ధర్నా నిర్వమించి వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ మలేరియా, మాతా శిశుమరణాల రేటు తగ్గదలలో ఆశాల పాత్ర కీలకంగా ఉందని, ఆరోగ్యశాఖకు సంబంధించి అన్ని ప్రచారాలు ప్రజల వద్దకు తీసుకువెళ్ళడంలో ఆశాలు ముఖ్యపాత్రపోషిస్తున్నారని అన్నారు. ఆశాలకు పనివేళలో భద్రత కల్పించాలని, ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొప్పుల శ్రీను, ఆశా యూనియన్ నాయకులు సునీత, శారద, శ్రీలత, మహాలక్ష్మి, ప్రమీల, మణి, సుజాత, సంధ్య, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పిహెచ్సి ముందు ఆశాల నిరసన

అశ్వారావుపేట రూరల్, మార్చి 21 (ప్రభాతవార్త:



న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల పరిధిలోని వినాయకపురం పిహెచ్సి ముందు ఆశా కార్యకర్తలు ప్లకార్డులతో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు అనుబంధ యూనియన్ నాయకురాలు భారత మాట్లాడుతూ గత 20ఏళ్ళుగా పేదల ఆరగ్యంపట్ల శ్రద్ధతీసుకొని వారికి అనేక సేవలు అందించే మా పరిస్థితి కడు దయనీంగా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశాలకు విధులు అప్పగించే విషయంలో ఉన్న శ్రద్ధ వేతనాలు పెంచే విషయంలో లేదన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగమణి, తిరుపతమ్మ, విష్ణు, చిలకమ్మ, మంగ, వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.




# మునగ సాగుపై అవగాహన సదస్సు



దమ్మపేట, మార్చి 21 (ప్రభాతవార్త):

మండల కేంద్రం దమ్మపేటలోని రైతువేదికలో శుక్రవారం మునగ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. దమ్మపేట, అశ్వారావుపేట రైతులకు నిర్వహించిన ఈ సదస్సుకు అడిషనల్ కలెక్టర్ ఎం విద్యచందన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 5 ఎకరాల లోపు చిన్నరైతులకు, 10ఎకరాల లోపు ఎస్సీ, ఎస్టీ రైతులకు ఇజిఎస్ ద్వారా మునగ సాగుకు రూ.1.10లక్షల సబ్సిడీ ఇస్తూ అవకాశం కల్పిస్తుందని అన్నారు. మునగకు అధిక ధర ఉండటమే కాకుండా మునగ ఆకు కూడా చాలా విలువైందని దీని వలన రైతుకు అధిక ఆదాయం వస్తుందని అన్నారు. అదే విధంగా ప్రతీరైతు ఫారం పాండ్ చేసుకొని చేపల పెంపకం చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతీఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారి బాబూరావు, డివిజన్ అధికారి రవి కుమార్, ఎంపిడిఓలు ప్రవీణ్ కుమార్, రవీంద్ర రెడ్డి, ఎంపిఓ రామారావు, ఎపిఓ సుధాకర్‌రావు, కార్యదర్శి సంజీవ్ రెడ్డి, ఉపాధిహామీ, సెర్ప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ఎఐయుకెఎస్ 2వ మహాసభ



దమ్మపేట, మార్చి 21 (ప్రభాతవార్త):

మండల పరిధిలోని జమేదారుబంజరలోఎఐయుకెఎస్ 2వ మహాసభ విజయవంతంగా జరిగిది. ఈ మహాసభలో వగ్గెల ప్రసాద్ జెండా ఆవిష్కరించగా మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా భిక్షం, ఎఐయుకెఎస్ జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్‌లు మాట్లాడుతూ కేంద్రం రైతాంగ నల్లచట్టాలను తెచ్చి వ్యవసాయాన్ని కార్పొరేట్‌కు అనుకూలంగా మారుస్తుందన్నారు. ఎస్‌కెఎం ఆధ్వర్యంలో మోడీ అనుసరిస్తున్న రైతాంగ, కార్మిక విధానాలకు వ్యతిరేకంగా ఒకపక్క పోరాటాలను నిర్వహిస్తూనే ఎఐయుకెఎస్ ఆధ్వర్యంలో కూడా ఉద్యమాలు నిర్వహిసు ్తందని అన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత ్వం ఎన్నికలకు ముందు రైతాంగానికి ఎన్నోహామీలు ఇచ్చి అధికారం వచ్చాక ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని, రైతుభరోసా హామీ, పంట బోనస్‌లు నామమాత్రంగానే అమలౌతున్నాయని అన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా అధ్యక్షులుగా కుంజా కాంతారావు, ఉపాధ్యక్షులుగా తాటి సత్యం, కార్యదర్శిగా పండూరి వీరబాబు, సహాయ కార్యదర్శిగా కాక రమేష్, కోశాధికారిగా కూరం పోతురాజుతో పాటు ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సభలో నాయకులు గోకినేపల్లి ప్రభాకర్, అమర్లపూడి రాము, తోడెం దుర్గమ్మ, ముత్యాలరావు, రాముడు, మహేష్, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లగూడెం లో వైభవంగా బోనాల ప్రదర్శన

**- లక్ష్మీ తిరుపతమ్మ తల్లికి బోనాలు సమర్పించిన మహిళలు**

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు, గ్రామస్తులు**

**కామేపల్లి, మార్చి 21 ప్రభాతవార్త:**



కామేపల్లి మండల పరిధిలోని తాళ్ల గూడెం గ్రామంలో వేంచేసి ఉన్న గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ తల్లి కి మహిళ లు, భక్తులు, గ్రామస్తులు శుక్రవారం భారీగా బోనాలు సమర్పించారు.ఇటీవల తాళ్ల గూడెం లో గోపయ్య సమేత లక్ష్మి తిరుపతమ్మ తల్లి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో పుచ్చకాయల వెంకటేశ్వర్లు సారధ్యంలో గోపయ్య సమేత



లక్ష్మీ తిరుపతమ్మ తల్లికి కళ్యాణం ను వైభవంగా నిర్వహించారు. ఆ రోజు నుండి ఎంతో నిష్టతో పూజలు చేసిన ఆ గ్రామ ప్రజలు, మహిళలు 16 రోజుల పండగ సందర్భంగా గ్రామంలో మహిళలు బోనాలు ఎత్తుకొని మేళతాళాలతో గ్రామ పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు.అనంతరం గోపయ్య సమేత లక్ష్మి తిరపమ్మ తల్లికి బోనాలు సమర్పించారు.మొక్కులు కూడా చెల్లించారు.ఈ కార్యక్రమంలో పుచ్చకాయల వెంకటేశ్వర్లు,పుచ్చకాయల బాబు, పుచ్చకాయల కృష్ణ యాదవ్,పుచ్చకాయల చిన్న వెంకటేశ్వర్లు,ఎర్రబోయిన నాగేశ్వరరావు, పుచ్చకాయల వీరనారి, రమేష్,పుచ్చకాయ ల కోటయ్య, వెంకటకృష్ణ, పుచ్చకాయల శ్రీను,వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు

**- 288 మంది విద్యార్థులు హాజరు**

**- పరిశీలించిన తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంఈఓ జి.వెంకట్**

**- పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు**

**కామేపల్లి,మార్చి 21 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలంలో శుక్రవారం ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు రెండు కేంద్రాల్లో ప్రశాంతంగా జరిగాయి.కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 162 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 161 మంది హాజరయ్యారు.ఒక విద్యార్థి హాజరు కాలేదు.ఎం జె పల్లి హైస్కూల్లో 128 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 127మంది పరీక్ష రాశారు.ఒక



విద్యార్థి పరీక్ష కు హాజరు కాలేదు.దీంతో మండలంలో మొత్తం 290 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా ఇద్దరు విద్యార్థులు గైరాజర్ అయ్యారు.దీంతో ఈ రెండు కేంద్రాల్లో 288మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై బి.సాయికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తును నిర్వహించారు.పరీక్ష కేంద్రాలను తాసిల్దార్ సిహెచ్ సుధాకర్,ఎంఈఓ జి.వెంకట్ పరిశీలించారు.కామేపల్లి కేంద్రానికి చీఫ్ సూపరిండెంట్ గా పి.జ్యోతి, డిపార్ట్మెంట్ ఆఫీసర్ గా ఏ. కామేశ్వరరావు, ఎం జె పల్లి కేంద్రానికి చీఫ్ సూపరిండెంట్ గా ఏ. శైల, డిపార్ట్మెంట్ ఆఫీసర్ గా కె. కోటేశ్వరమ్మ వ్యవహరించారు.

# పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

**- మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు**

**కారేపల్లి మార్చి 21 ప్రభాతవార్త :**

సింగరేణి మండల వ్యాప్తంగా శుక్రవారం పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. మూడు పరీక్ష కేంద్రాలను ఎస్సై ఎన్ రాజారామ్ పర్యవేక్షించారు.పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూశారు.పరీక్షా కేంద్రాల వద్ద ముందస్తు చర్యల్లో భాగంగా 144 సెక్షన్ ను విధిస్తూ..జిరాక్స్ సెంటర్లను సైతం మూసి వేశారు.విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా అన్ని రకాలుగా పటిష్ట చర్యలు చేపట్టాలని తెలిపారు.పదవ తరగతి పరీక్షలకు 565 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. మోడల్ స్కూల్ నందు 240 మంది జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 240 కోమట్ల గూడెం జిల్లా పరిషత్ పాఠశాల యందు 160 మంది విద్యార్థులకు కేటాయించారు. విద్యార్థులు గంట ముందుగా పరీక్షా కేంద్రాలకు వచ్చారు. మండల పరిధిలోని. బాజీ మల్లయ్య గూడెం 22 గేట్ కారేపల్లి 6 కోమట్ల



గూడెం 11 మాణిక్యారం 13 విశ్వనాథపల్లి 10 కస్తూరిబా విద్యాలయం 38 మోడల్ స్కూల్ 94 మేకల తండా ఆశ్రమ పాఠశాల 53 ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాల 45 గేటు రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాల 21 మైనార్టీ గురుకుల పాఠశాల నిర్మల హై స్కూల్ 43 జెడిపివి మాదారం 25 ప్రతి విద్యాలయం 12 మైనార్టీ గురుకులం 57 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.మండల విద్యాశాఖ అధికారి జయరాజ్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద మోలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మంచినీటి సౌకర్యంతో పాటు వైద్య శిబిరం విద్యార్థులకు టాయిలెట్స్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

# నిరుపయోగంగా మారిన షాది ఖానా

**- పట్టించుకోని అధికారులు మైనార్టీ నేత గౌసుద్దీన్**

**కారేపల్లి మార్చి 21 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన కారేపల్లి లో మజీద్ పక్కన గల షాదిఖాన భవనం నిరుపయోగంగా మారిందని జిల్లా మైనార్టీ నాయకులు మాజీ వార్డు సభ్యులు గౌసుద్దీన్ అన్నారు. కారేపల్లి లో శుక్రవారం మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో, అప్పటి మాజీ వైరా ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ ముస్లిం మైనార్టీలకు కొరకు ఈదుగో పారి గోడకు 5 లక్షలు షాది ఖానా కొరకు సుమారు 35 లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తి చేసినట్టు



తెలిపారు . అయితే పర్యవేక్షణ లేకపోవడంతో నేడు నిరుపయోగంగా ఉండిపోయిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే షాది ఖానా ఉపయోగపడేలాగున ఉన్న భవనాన్ని వాడుక లోకి తేవాలని గతంలో కూడా చాలాసార్లు అధికారులకి విజ్ఞాపనలు చేసిన పట్టించుకోలేదని భవనం చుట్టూను పిచ్చి చెట్లతో అపరిశుభ్రతగా ఉందని అన్నారు.షాది ఖానా భవనాన్ని వాడుకలోకి తెస్తే ఇఫ్తార్ విందుకు, పెళ్లిళ్లకు ఫంక్షన్స్ కు ఉపయోగపడుతుందని తెలిపారు. గత ప్రభుత్వం ముస్లిం కుటుంబాలకు అందజేసిన తోఫా మాదిరిగానే రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందుకు అందజేయాలని కోరారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# ఉద్యమకారునికి మంత్రి పొంగులేటి ఆర్థిక సహాయం

**కారేపల్లి, మార్చి 21 ప్రభాతవార్త :**



బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు సాధిక్ అలీ ఇటీవల రహదారి ప్రమాదంలో గాయపడి కారేపల్లి లో చికిత్స పొందుతుండగా సమాచారం తెలుసుకున్నతెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పదివేల రూపాయలను తన అనుచరులతో శుక్రవారం బైకు ప్రమాద బాధితులకు అందజేశారు.కారేపల్లి మండల కేంద్రంలోని మసీద్ సెంటర్ నివాసి బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ నాయకులు సాదిక్ ఆలి గత పది రోజుల క్రితం బైక్ ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న సాదిక్ అలీ మంత్రి పొంగులేటికి వివరించడంతో స్పందించిన మంత్రి పొంగిలేటి తన అనుచరులతో ఆర్థిక సాయం అదజేయాలని సూచించడంతో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు పదివేల ఆర్థిక సాయం సాధిక్ అలీ కి అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరావు,ఎండి యాకుబ్ అలీ,తోగర శ్రీను,ఎస్.కె మజిద్ పాషా,అదెర్ల రామారావు తదిరులు పాల్గొన్నారు.

# నేటి తరానికి ఆదర్శంగా నిలిచిన అనంతమ్మ

**- పార్టీ నాయకుల నివాళి**

**- పి.సోమయ్య**

**కారేపల్లి, మార్చి 21 ప్రభాతవార్త:**

పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడి కడవరకు కమ్యూనిస్టుగా ఉండి నేటి తరానికి ఆదర్శంగా నిలిచిన మహిళ పడిగ అనంతమ్మని సిపిఎం రాష్ట్ర నాయకులు పి సోమయ్య అన్నారు.మాణిక్యారం మాజీ ఎంపిటిసి కామ్రేడ్ పడిగ అనంతమ్మ సంస్మరణ సభ శుక్రవారం మండల కమిటీ సభ్యులు కల్తీ రామచంద్రయ్య అధ్యక్షతన నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పి.సోమయ్య మాట్లాడుతూ గ్రామ పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడటంలో ఆమె కీలక పాత్ర పోషించారని,కడవరకు కమ్యూనిస్టుగా నిలిచి నేటి తరానికి ఆదర్శవంతంగా నిలిచారన్నారు.అనేక కష్టనష్టాలకు ఓర్చి,ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రజా సేవకే అంకితం అవడం అనంతమ్మకే సాధ్యమని,వారి ఆశయ బాటలో ముందుకు పోవడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్య పరిచి పోరాడటమే నేటి కమ్యూనిస్టుల కర్తవ్యం అని పిలుపునిచ్చారు.నివాళులర్పించిన వారిలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ,ఐద్వ జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ,పార్టీ మండల కార్యదర్శి కే నరేంద్ర,డివిజన్ కమిటీ సభ్యులు వజ్జ రామారావు,మండల కమిటీ సభ్యులు పండగ కొండయ్య,కరపటి వీరస్వామి, కరపటి సీతారాములు,కరపటి లక్ష్మయ్య,మల్లమ్మ, కొడెం బోస్,సాగబోయిన లక్ష్మయ్య,వడ్డారి వీరబాబు,రాఘవులు,పాయ వెంకటేశ్వర్లు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వైకుంఠధామాన్ని సుందరంగా తీర్చిదిద్దండి

### - మున్సిపల్ కమిషనర్‌ని కోరిన డాక్టర్ మట్ట..

సత్తుపల్లి మార్చి 21 ప్రభాతవార్త :



సత్తుపల్లి పట్టణంలోని ఊరు ముందు బాగాన ఉన్న వైకుంఠధామాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మున్సిపల్ కమిషనర్ కె నరసింహ వారి సిబ్బందిని కోరారు. వైకుంఠధామాన్ని డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మున్సిపల్ అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల తన రాజకీయ సలహాదారు గాదే సత్యం మృతి చెంద గా అంత్యక్రియలకు హాజరైనప్పుడు ఈ వైకుంఠధామం సుందరంగా తీర్చిదిద్దాలని డాక్టర్ మట్టా దయానందుకు మంత్రి తుమ్మల సూచించడం జరిగింది. దీనిలో భాగంగానే డాక్టర్ మట్టా దయానంద్ శుక్రవారం పరిశీలించి ఇక్కడకు దాన సంస్కారాలకి వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యాలు కలక్కుండా నూతన ఆధునీకరణ పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ నరసింహన్ వారి సిబ్బందిని డాక్టర్ మట్ట కోరడం జరిగింది. వీరి వెంట ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు మున్సిపల్ ఏఈ సురేష్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వందనపు సత్యనారాయణ పార్టీ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు గాదే చెన్నారావు గ్రాండ్ మోలాలి కమల్ పాషా తదితరులు హాజరైన వాళ్ళు ఉన్నారు.

## సత్తుపల్లిలో పొంగులేటి జన్మదిన వేడుకలు

### - బిజెపి ఆధ్వర్యంలో కిష్టారంలో వైద్య శిబిరం

సత్తుపల్లి మార్చి 21 ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల సహ ఇంచార్జ్ పొంగలేటి సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు సత్తుపల్లిలో ఆ పార్టీ నేతలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జన్మదినోత్స వాన్ని పురస్కరించుకుని, సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామంలో సింగరేణి సైలో బంకరు బాధితుల ఆరోగ్యాలను పరీక్షించడం కోసం, ఖమ్మం శ్రీరక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో సింగరేణి కలుషిత సైలో బంకర్ బాధితులు హాజరై పరీక్షల్లో జరిపించుకొని కావాల్సిన మందులను వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నంబూరి రామలింగేశ్వర రావు, కుసంపుడి రవీంద్ర, శ్యామ్ రాథోడ్, మున్న మిశ్రా నాయుడు రాఘవరావు, బానోత్ విజయ్, శివ యాదవ్, నరేష్, రహీమ్ తుల్ల, వసంతరావు, పర్శ రాంబాబు, మట్ట ప్రసాద్, బాలకృష్ణ రెడ్డి, శాలి శివ, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జేవిఆర్ఓసి, సిహెచ్‌పిని సందర్శించిన డైరెక్టర్ మైన్స్ ఆఫ్ సేఫ్టీ

సత్తుపల్లి మార్చి 21 ప్రభాతవార్త :



సత్తుపల్లి జలగం వెంగళరావు ఉపరితల గని, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ ( సి హెచ్ పి ) నీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ( ఎలక్ట్రికల్ ) హైదరాబాద్ ఆనంద వేలు శుక్రవారం సందర్శించడం జరిగింది. విద్యుత్తు రక్షణ విషయంలో యజమాన్యం తీసుకుంటున్నటువంటి జాగ్రత్తలు పట్ల ప్రత్యక్షంగా ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. అలాగే ఎలక్ట్రికల్ సేఫ్టీ కి సంబంధించి అధికారులకు అమూల్యమైన సలహాలు సూచనలను ఆనంద వేలు ఇవ్వటం జరిగింది. అలాగే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమైన విషయాలు వివరించి ఇంకా ఎటువంటి చర్యలు తీసుకోవాలో అధికారులతో డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఆనంద వేలు సమగ్రంగా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేవియర్ ప్రాజెక్టు అధికారి ఎన్వీఆర్ ప్రహ్లాదు ఏరియా ఇంజనీరు కేఎస్ఎన్ రాజు కొత్తగూడెం ఏరియా రక్షణ అధికారి ము క్కపాటి వెంకటేశ్వరరావు జేవిఆర్ఓసి ప్రాజెక్టు ఇంజనీర్ డి శ్రీనివాసరావు సూపర్డెంట్ ఆఫ్ మైన్స్ బి రాజేష్ రావు ఏరియా వర్క్ షాప్ డీజీఎం శ్రీకాంత్ తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

## బేకరీ షాప్ ప్రారంభించిన డాక్టర్ మట్ట

కల్లూరు మార్చి 21 ప్రభాతవార్త :



మండల కేంద్రమైన కల్లూరు లో మారుతి అయ్యంగారి బేకరీ నూతన షాపును రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ శుక్రవారం ప్రారంభించారు. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ షాపు యజమాని మోహన్ అభినందించి వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలని డాక్టర్ మట్ట కోరారు. కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఖమ్మం జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకులు, ఏనుగు సత్యంబాబు, లక్కినేని కృష్ణ, యువ నాయకులు ఆళ్లకుంట నరసింహారావు, నోట్ కృష్ణారెడ్డి, కుసునూరి బాల కోటేశ్వరరావు, ఎస్కే మైబు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చిన సండ్ర

సత్తుపల్లి మార్చి 21 ప్రభాతవార్త:



ముస్లింల పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా సత్తుపల్లి జమే మసీద్ (పెద్ద మసీదు) లో శుక్రవారాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఇచ్చారు. గత 15 సంవత్సరాల నుంచి ప్రతి ఏడాది రంజాన్ మాసాని పురస్కరించుకొని సండ్ర ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయటం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా శుక్రవారం సత్తుపల్లి పట్నంలోని జమే మసీదులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన సందర్భంగా సండ్ర మాట్లాడుతూ కటోర ఉపవాస దీక్షను చేసి సాయంత్రం వేళలో ఉపవాసం వీడిచే ఇఫ్తార్ ఏర్పాటు చేసే అవకాశం ఆ భగవంతుడు తన ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా రంజాన్ మాసంలో ముస్లిం సోదరులందరికీ అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు . వీరితోపాటు కొత్తూరు ఉమామహేశ్వరరావు, మల్లూరు అంకమరాజు, చాంద్ పాషా , అద్దంకి అనిల్, బి ఆర్ ఎస్ పార్టీ సత్తుపల్లి పట్టణ అధ్యక్షుడు రఫీ, వల్లభనేని పవన్, గాదే సురేష్, పర్వతనేని వేణు, జమే మసీద్ సదర్ నయాబ్ రసూల్, న్యాయవాది పాషా సలీం మాస్టారు ,మిద్దె శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## సీఎంను కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట

### - నియోజకవర్గం పనులకు నిధులు మంజూరుకి వినతి

సత్తుపల్లి 21 ప్రభాతవార్త :



తెలంగాణ సచివాలయంలోరాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి చాంబర్ లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సత్తుపల్లి పరిధిలోని కిష్టారం సింగరేణి లోని శైలో బంకర్, వల్ల కిష్టారం అంబేద్కర్ నగర్ బీసీ కాలనీ వాసులు పడుతున్న ఇబ్బందులు గురించి సీఎం కి వివరించి వారి సమస్యల పరిష్కరించాలని కోరారు. అలాగే సత్తుపల్లి నియోజకవర్గంలో నూతన ప్రభుత్వ ఐటిఐ కాలేజ్ ని మంజూరు కొరకు మరియు నియోజకవర్గం లో వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సీఎంని కోరటం జరిగింది. అనంతరం కాళోజీ నారాయణరావు యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ నూతన వైస్ ఛాన్సర్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పీవీ నందన్ కుమార్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి లను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## సింగరేణిచే చలివేంద్రం ఏర్పాటు



సత్తుపల్లి మార్చి 21 ప్రభాతవార్త :

రోజు రోజుకి ఎండలు తీవ్రంగా ఉన్న దృష్ట్యా వేసవికాలంలో ప్రయాణికులకు దాహం తీర్చేందుకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు జిల్లా కలెక్టర్ ముజుముల్ ఖాన్ సింగరేణి జనరల్ మేనేజర్ సాలెం రాజు లఆదేశాల మేరకు సత్తుపల్లి ఆర్టీసీ బస్టాండ్ లో సింగరేణి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ మంచినీటి చలివేంద్రాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ జేవిఆర్ పిఓ ఎన్వీఆర్ ప్రహ్లాద్ ఆధ్వర్యంలో ప్రారంభించి ప్రయాణికులకు మంచినీరు స్వయంగా అందించారు. ఎమ్మెల్యే మట్టా రాగమయి జిల్లా కలెక్టర్ లా చూసిన మేరకు సింగరేణి సంస్థ మంచినీటి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల డాక్టర్ మట్టా దయానంద సింగరేణి సంస్థను అభినందించారు. సింగరేణి ఆధ్వర్యంలో గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానందు గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో తాసిల్దార్ యోగేశ్వరరావు ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, జే వి ఆర్ వెల్ఫేర్ అధికారి దేవదాస్ సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, పింగళి శామ్యూల్ తోట సుజలా రాణి ఇమ్మనేని ప్రసాద్ రావు, మలిరెడ్డి మురళి రెడ్డి, నరేంద్ర రెడ్డి కమల్ పాషా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సింగరేణి ఉద్యోగులు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వరి పంటలను పరిశీలించిన ఏఓ..



**కూసుమంచి, మార్చి 21 (ప్రభాతవార్త) :**
కూసుమంచి మండలంలోని మునగేపల్లి గ్రామంలో వరి పొలాలను మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వరిలో కాండం తొలిచే పురుగును గమనించడం జరిగిందని రైతుల సకాలంలో గమనించి సస్యరక్షణ చర్యలు చేపట్టవలసిందిగా కోరారు. కాండం తొలిచే పురుగు తల్లి ఆడ పురుగులు ముదురు గోధుమ/ఎండు గడ్డి/పసుపు రంగులో, ముందు జత రెక్కలపై నల్లటి మచ్చలు కలిగి ఉంటాయనీ, గోధుమ రంగు వెంట్రుకలతో కప్పబడిన గుడ్ల సముదాయం ఆకు కొనలపై కనపడుతుందనీ, వరిని ఆశించే కాండం తొలిచే పురుగు, పంటను నారుమడి నుండి ఈనే దశ వరకు ఎప్పుడైనా ఆశించే అవకాశం ఉంటుందనీ నారు మడిలో ఆశిస్తే మొక్కలు, పిలక దశలో ఆశిస్తే మొవ్వులు ఎండి చనిపోతాయనీ అంకురం నుండి చిరుపొట్ట దశలో ఆశిస్తే, ఈనే దశలో గింజలకు పోషక పదార్థాలు అందక, గింజలన్నీ తాలు గింజలుగా మారి తెల్ల కంకులు ఏర్పడతాయనీ తెలిపారు. ఉధృతిని బట్టి, సస్యరక్షణ మందులైన క్వినాల్ ఫాస్ 2 మి.లీ లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ లేదా ఎసిఫేట్ 75 ఎస్.పి 1.5 గ్రా. లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 18.5 ఎస్.సి 0.3 మి.లీ లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్.పి 2 గ్రా. లేదా టెట్రానిలిప్రోల్ 0.5 మి.లీ లీటరు నీటికి కలిపి మందులను మారుస్తూ పిచికారీ చేయాలాని సూచించారు.

## భద్రమ్మ మరణం తీరనిలోటు

**కూసుమంచి, మార్చి 21 (ప్రభాతవార్త) :**



కూసుమంచి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎడవల్లి వెంకట్ రెడ్డి తల్లి భద్రమ్మ శుక్రవారం మరణించారు. మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి భద్రమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సీడీసీ చైర్మన్ యరబోలు సూర్యనారాయణరెడ్డి, రామసహాయం నరేష్ రెడ్డి, బజ్జూరు వెంకటరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

**నేలకొండపల్లి, మార్చి 21 ప్రభాతవార్త:**



రైతుల కోసం ఏర్పాటు చేయనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ కోటి సైదారెడ్డి వెల్లడించారు. శుక్రవారం రైతు వేదిక నందు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ మధ్య దళారులను నమ్మి మోసపోకుండా రైతులు తమ ధాన్యంను కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వం అందచేస్తున్న మద్దతు ధరను పొందాలని ఆయన చెప్పారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, అందుబాటులో ఉండే విదంగా చూస్తామన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సిబ్బంది అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పిఏసిఎస్ ఉపాధ్యక్షురాలు బండారు సుహాసిని, సంఘం డైరక్టర్‌లు మైసా శంకర్, మన్నె కృష్ణారావు, తీగ రమణయ్య, సంఘం సిఇవో ఖమ్మం వెంకటేశ్వర్లు, సిబ్బంది కనపర్తి నాగేందర్, రైతులు పాల్గొన్నారు.

## బైక్‌ను తగలబెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

**నేలకొండపల్లి, మార్చి 21 ప్రభాతవార్త:**
గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనంను దగ్ధం చేసిన ఘటన శుక్రవారం నాచేపల్లి గ్రామంలో వెలుగులోకి వచ్చింది. గోగుల రామయ్య తన ద్విచక్ర వాహనంను రోజులాగే ఇంటి వద్ద ఉంచాడు. కాగా గుర్తు తెలియని వ్యక్తులు సదరు వాహనాన్ని గ్రామ సమీపంలోని సాగర్ కాలువ కట్ట వద్దకు తీసుకు పోయి తగలబెట్టారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలంకు చేరుకుని విచారించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా 'పొంగులేటి' జన్మదిన వేడుకలు..



**కూసుమంచి, మార్చి 21 (ప్రభాతవార్త) :**
కూసుమంచి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల సహ ఇన్చార్జి, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసనమండలి సభ్యులు పొంగులేటి గులేటి సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కూసుమంచి బస్టాండ్ సెంటర్లో బాణసంచా పేల్చి, కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈసందర్భంగా గుండా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ పొంగులేటి సుధాకర్ రెడ్డి అంచెలంచెలుగా ఎదిగారని కొనియాడారు. ఆయన పార్టీకి చేస్తున్న సేవ, అంకితభావం అనుచరణీయమన్నారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు మరింత సేవచేయాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బెల్లం మురళి, మంద చంద్రశేఖర్ గౌడ్, మహేంద్ర నాయక్, దాసరి దుర్గయ్య, బద్దం వెంకటరెడ్డి, పిట్టల వేణు, గుండా విజయ్ పాల్ రెడ్డి, అడెపు మధు, దాసరి శేఖర్, తదితరులు పాల్గొన్నారు

## మునిగేపల్లిలో అధికారుల క్షేత్రసందర్శన

**కూసుమంచి, మార్చి 21 (ప్రభాతవార్త) :**



కూసుమంచి మండలంలోని మునిగేపల్లి గ్రామంలో ఊర చెరువు ఆయకట్టు కింద సాగుచేసిన వరి పొలాలను శుక్రవారం వ్యవసాయ శాఖ, ఇరిగేషన్ శాఖ అధికారులు సంయుక్తంగా సందర్శించారు. ఊర చెరువు ఆయకట్టు పరిధిలో సుమారు 80 ఎకరాల వరి, 20 ఎకరాల మొక్కజొన్న సాగులో ఉందని, ప్రస్తుతం పంటల పరిస్థితి బాగుందని తెలిపారు. చెరువులో నీరు తగ్గిపోతున్నందున నీటిని మరొక పది రోజులు పాటు విడుదల చేయాలని రైతులు విజ్ఞప్తి చేయగా ఇరిగేషన్ డీఈ రత్నకుమారి, ఏఈలు, వ్యవసాయ శాఖ ఏడీఏ సరిత, ఏవో వాణి, టెక్నికల్ ఏవో అరుణ, వ్యవసాయ విస్తరణ అధికారి రవీందర్ రైతులతో కలిసి పంటలను పరిశీలించారు. అనంతరం ఊర చెరువు ఓటీ ని పరిశీలించి, నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారుల వెంట రైతులు పాల్గొన్నారు.

## చేపల పెంపకంలో



## యాజమాన్యపద్ధతులు పాటించాలి

**కూసుమంచి, మార్చి 21 (ప్రభాతవార్త) :**
మత్స్య కారులకు జరుగుతున్న 'మత్స్య రంగంపై క్షేత్రస్థాయి సందర్శన' అను అంశంపై క్షేత్రస్థాయి శిక్షణా కార్యక్రమం (రెండవ బ్యాచ్) 2వ రోజు శుక్రవారం విజయవంతంగా ముగిసింది. ములుగు జిల్లా నుంచి 10 మంది మత్స్య కారులు హాజరైనారు. మత్స్యకారులు జిల్లాలోని మంగళగూడెంలో గల రీ సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ (రాస్) లో పెంచతగ్గ వివిధ రకాల చేప జాతుల గురించి, వాటి పెంపకంలో పాటించవలసిన వివిధ రకాల యాజమాన్య పద్ధతుల గురించి క్షేత్రస్థాయిలో మత్స్యకారులను అడిగి తెలుసుకున్నారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో వైరాలో గల చేప పిల్లల ఉత్పత్తి కేంద్రంలో గల ఎకో ఫ్రెండ్లీ ఫిష్ హేచరీ ను క్షేత్రస్థాయిలో సందర్శించి హేచరీలో చేప పిల్లల తయారీ, పాటించవలసిన మెళకువల గురించి అడిగి తెలుసుకున్నారు. పాలేరులో గల బద్రి ఐస్ ప్లాంట్ సందర్శించి ఐస్ తయారీ, చేపలను పట్టుబడి చేసి ఎగుమతి చేసే సమయంలో ఐస్ వాడడం వలన కలిగే లాభాలను గురించి మత్స్య రైతులకు మత్స్య శాస్త్రవేత్త బి. రవీందర్ క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా పాలేరు చెరువులో నిర్మించిన పంజ రాలలో చేపల పెంపకం గురించి కూడా రైతులకు సంక్షి ప్తంగా వివరించారు. చివరిగా విజయ్ కుమార్ కోరమేను ఫిష్ ఫార్మ్స్, హేచరీ, నేరెళ్లపల్లి నల్లగొండ




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## వర్కింగ్ జర్నలిస్ట్ నూతన కమిటీ

**కూసుమంచి, మార్చి 21 (ప్రభాతవార్త) :**



కూసుమంచి మండలంలో ప్రస్తుతం జర్నలిస్టులుగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరు కలిసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. శుక్రవారం ఇక్కడ మండలంలోని 18మంది జర్నలిస్టులు సమావేశమై కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ ఏర్పాటు, వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, జర్నలిస్టుల పనితీరు, ప్రజల సమస్యలపై కచ్చితమైన వార్త ప్రచురించే విధానం, వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకునే అంశాలపై చర్చించారు. కూసుమంచి మండల వర్కింగ్ జర్నలిస్ట్ నూతన కమిటీ అధ్యక్షుడిగా జీళ్ళచెరువు గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పెండ్ర అంజయ్యను మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా సారబుడ్ల గోవిందరెడ్డి, గౌరవ సలహాదారులుగా పందిరి వెంకట రెడ్డి, వేముల జనార్ధన్ రావు, ప్రధాన కార్యదర్శిగా వడ్డెబోయిన వెంకయ్య, కోశాధికారిగా గరిణి నాగేశ్వర రావు, కార్యదర్శులుగా జిల్లపల్లి వెంకటేశ్వర్లు, మేడవరపు రాంబ్రహ్మం, సహాయ కార్యదర్శులుగా ఇరుగు శ్రీనివాస్, కొలికపొంగు సతీష్, ప్రచార కార్యదర్శులుగా కొండా శ్రీనివాసరావు, పోశం నాగార్జున, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ గా కొమ్ము వెంకటేష్, భూక్యా రాజేష్, సభ్యులుగా మాతంగి భార్గవ్, రాయబారపు రమేష్ లను ఎన్నుకున్నారు..

## ప్రశాంతగా మొదలైన 'పది' పరీక్షలు..



**కూసుమంచి, మార్చి 21 (ప్రభాతవార్త) :**
మండలంలో శుక్రవారం పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైనాయి. మండలంలో కూసుమంచి ఉన్నతపాఠశాలలో రెండు సెంటర్లు, నాయకన్ గూడెం ఉన్నతపాఠశాలలో ఒక సెంటర్ ఏర్పాటు చేశారు అధికారులు. ఈ రెండు సెంటర్లలో మొత్తం విద్యార్థినీ, విద్యార్థులు 425మంది పరీక్షలు రాస్తున్నారు. కూసుమంచి ఏ, బీ సెంటర్లలో 311 మంది, నాయకన్ గూడెం సెంటర్ లో 114 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని ఎంఈవో రాయల వీరస్వామి తెలిపారు. కాగా శుక్రవారం ప్రారంభమైన పరీక్షకు ఉదయం 9:30 గంటల సమయానికి విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. అదనంగా 5నిమిషాల సమయం కేటాయించినట్లు తెలిపారు. కాగా మొదటిరోజు పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ విధులలో ఉన్న జిల్లా అధికారులు తనిఖీ చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలవద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యార్థులకు ఏరకమైన ఇబ్బందులు తలెత్తకుండా మౌళిక వసతులు కల్పించామని తెలిపారు.

## పది పరీక్షలకు ఇద్దరు విద్యార్థులు గైర్‌హాజర్

**నేలకొండపల్లి, మార్చి 21 ప్రభాతవార్త:**
మండల వ్యాప్తంగా 456 మంది విద్యార్దులకు 454 మంది కి ఇద్దరు విద్యార్దులు మాత్రం గైర్‌హాజరైనట్లు విద్యాశాఖ అధికారి బి.చలపతిరావు తెలిపారు. నేలకొండపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాటశాల నందు 171 మందికి 170 మంది, సింగారెడ్డిపాలెం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నందు 170 మందికి 169 మంది విద్యారులు, చెరువుమాధారం గ్రామం లోని జిల్లా పరిసత్ హైస్కూల్ నందు 115 మందికి 115 మంది విద్యార్దులు హాజరైనారని చెప్పారు. చెరువుమాధారం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్ష రాస్తున్న రాయగూడెం గ్రామంకు చెందిన విద్యార్ది బోయపాటి ధనుష్ ఫిట్స్‌కు గురై క్రిందపడ పోయాడు. ఇది గమనించిన ఉపాధ్యాయుల 108 అంబులెన్స్ వాహనం లో నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్‌కు తరలించారు. సిహెచ్‌సి డాక్టర్ కే.రాజేష్ వైద్య చికిత్సలు చేసారు. అనంతరం ధనుష్ పరీక్ష రాసారు. నేలకొండ పల్లి లో పరీక్షా కేంద్రంను స్క్వాడ్ సందర్శించింది.

# అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలి

**జిల్లా బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని నిర్వహించిన అదనపు కలెక్టర్**



*ఖమ్మం, మార్చి 21, ప్రభాత వార్త:* అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా బ్యాంకర్లు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బ్యాంకులు సకాలంలో ఋణాలు అందించి ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని అన్నారు. 202425 వార్షిక ఋణ ప్రణాళికలో డిసెంబర్ 2024 వరకు 3610.49 కోట్లు స్వల్పకాలిక పంట ఋణాలుగా అందచేయడం జరిగిందని, వ్యవసాయ టర్మ్ ఋణాలుగా వ్యవసాయ రంగానికి 1801.04 కోట్లు బ్యాంకుల ద్వారా ఇవ్వడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ ఋణాలను సకాలంలో అందించి లక్ష్యాలను సాధించాలని, రైతులు పంట ఋణాలు సకాలంలో చెల్లించేలా అధికారులు క్షేత్ర స్థాయిలో శ్రద్ధ కనబరచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సూక్ష్మ ఋణాల క్రింద సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి పరిశ్రమలకు గాను 1569.82 కోట్లు ఇవ్వడం జరిగ్నిదని, విద్యా ఋణాలుగా 24.63 కోట్లు, గృహ ఋణాలుగా 73.97 కోట్లు అందించడం జరిగిందని ఆయన అన్నారు. ప్రాధాన్యతా రంగాలకు మొత్తంగా 7818.81 కోట్లు అందించడం జరిగిందని తెలిపారు. అప్రధాన్యత రంగాలకు 3644.19 కోట్లు అందించినట్లు, మొత్తంగా జిల్లాలో 11463 కోట్లు డిసెంబర్, 2024 మాసము వరకు బ్యాంకుల ద్వారా అందించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు సకాలంలో ఋణాలు అందచేసి లబ్దిదారులకు ప్రయోజనం కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో 891 మహిళా సంఘాలకు 202425 సంవత్సరానికి రూ. 17769.95 లక్షల బ్యాంక్ లింకేజీ ఋణాలు ఇప్పటి వరకు అందించామన్నారు. అర్హత ఉన్న సంఘాలకు ఋణాలు అందించాలని తెలిపారు. పి.ఎం.ఇ.జి.పి., పి.ఎం.ఎఫ్.ఎం.ఇ. ఋణాలు లబ్దిదారులకు సకాలంలో అందించాలని ఆయన సూచించారు. పాడి, మత్స్య పరిశ్రమలకు సంబంధించి లబ్దిదారులకు కిసాన్ క్రెడిట్ ఋణాలు సకాలంలో ఇవ్వాలని తెలిపారు. రిజర్వు బ్యాంకు సూచనల మేరకు నూరు శాతం ప్రజలకు డిజిటల్ సేవలు అందించేలా కృషి చేయాలని, దీనికి బ్యాంకులు ప్రజలకు తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పోటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ 202526 ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, ఆర్బీఐ ఎల్డిఓ పల్లవి, నాబార్డ్ డిడిఎం సుజిత్ కుమార్, ఎస్బిఐ ఆర్ఎం జి. లింగస్వామి, యుబిఐ డిజిఎం హనుమంత రెడ్డి, టిజిఎం ఆర్ఎం విజయ్, ఇంచార్జ్ ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వాసవి రాణి, వివిధ శాఖల అధికారులు, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

# .చెరువును కబ్జా చేసిన ఆంధ్ర రైతులు-ఆంధ్ర,తెలంగాణ సరిహద్దుల్లో ఉద్రిక్తత

**ఉపాధి పనులు అడ్డుకున్న ఆంధ్ర రైతులు.**

**..కళ్ళు మూసుకున్న రెవెన్యూ, ఐబి, శాఖలు..**

**పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎంపీడీవో..**





*సత్తుపల్లి మార్చి 21 ప్రభాతవార్త* పూర్వకాలం నుండి ఉన్న చెరువును ఓతాసిల్దారు కాసులు కి కక్కుర్తి పడి ఆంధ్ర ప్రాంత రైతులకి ఏకంగా చెరువుకి పట్టాలిచ్చి తెలంగాణ, ఆంధ్ర, వాసుల మధ్య చిచ్చు పెట్టారు. ఈ చెరువు పూర్తిగా తెలంగాణ ప్రాంతంలో ఉండగా ఉపాధి హామీ పథకం కింద కూలీలు చెరువులో పనిచేస్తుండగా ఆంధ్ర ప్రాంతానికి చెందిన రైతులు మాకు పట్టాలు ఉన్నాయి ఇక్కడ పనులు చేయటానికి వీల్లేదనిగత రెండు రోజుల నుంచి అడ్డు తగిలి పనులు ఆపు చేయడంతో సరిహద్దు ప్రాంతవాసులకి మధ్య ఉద్రిక్త ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ చెరువు మా ప్రాంతంలో ఉందని పనులు చేయించుకుంటామని తెలంగాణ రైతులు పట్టుబడుతుండగా మాకు గత కొన్నాళ్ళ నుంచి భూపట్టాలు ఉన్నాయని ఆంధ్ర ప్రాంత రైతులు అడ్డు తగిలి పనులు ఆఫ్ చేయటంతో శుక్రవారం ఉపాధి కూలీలు ఆంధ్ర రైతుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. వివరాల్లోకెళ్తే సత్తుపల్లి మండలం పాకలగూడెం పంచాయతీ సత్యనారాయణపురం గ్రామ సమీపంలో ఉన్న వెనుకకుంట చెరువు సికాన్ని ఆంధ్ర రాష్ట్రానికి చెందిన సరిహద్దుల్లోని చింతంపల్లి గ్రామ వాసులకు నాటి తాసిల్దారు పెద్ద ఎత్తున కాసులకి కక్కుర్తి పడి భూ పట్టాలిచ్చేశాడు. బేతుపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 133 /3 నుండి133/14 వరకు వెనుక కుంట చెరువు 36 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఇట్టి చెరువు నేడు ఆక్రమణ గురై కేవలం ఐదు ఎకరాలకు మాత్రమే పరిమితమై ఉంది.చెరువు కిలక్షల ఖర్చు చేస్తున్నారు : మిషన్ కాకతీయ పేరుతో గతంలో ఈ చెరువుకు దాదాపు 20 నుండి 30 లక్షల వరకు ఖర్చు చేసినట్లు రైతులు తెలుపుతున్నారు. అలాగే ఉపాధి హామీ పథకం కింద ప్రస్తుతం రెండు లక్షల రూపాయల పనులు చేపట్టేందుకు గత రెండు రోజుల నుంచి కూలీలు చెరువు వద్ద పనిచేస్తుండగా సరిహద్దు రాష్ట్రాలకు చెందిన వారు మధ్య ఈ చెరువు సిచ్చు ఆగాదాన్ని లేపింది. గత ఏడాది డిసెంబర్ నెలలో వార్త కథనాలతో ఈ చెరువు తీరు ను వివరించడం జరిగింది. అయినప్పటికీ నేటికీ అది అధికారులు పరిష్కరించకపోవడంతో తెలంగాణ ఆంధ్ర ప్రాంత రైతులు మధ్య ఈ చెరువుచిచ్చు వివాదంగా నెలకొనడంతో రెవెన్యూ శాఖ, ఐబి శాఖ అధికారులు గాని పట్టించుకోకుండా కళ్ళు మూసుకొని ఉండటం పట్ల ఆ శాఖలు తీరుపై రైతులు దుమ్మెత్తి పోస్తున్నారు. గత రెండు రోజుల నుంచి ఈ చెరువు వద్ద సరిహద్దు ప్రాంత రైతులు మధ్య తీవ్ర ఉద్రిక్త ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎంపీడీవో : పాకలగూడెం పంచాయతీలోని ఉన్న ఒక్కగానొక్క వెనుక కుంట ఈ చెరువు దాదాపు 500 ఎకరాల ఆయకట్టుకు నీరు అందిస్తుందని పూర్వ నుండి దీన్ని ప్రభుత్వం నుండి మరియు ఈ ప్రాంత రైతులు కలిసి అభివృద్ధి చేస్తూ వస్తున్నారు. దీనిలో భాగంగా ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద రెండు లక్షల రూపాయలు మంజూరు చేసి చెరువు అభివృద్ధి పనులు గత రెండు రోజుల నుంచి చేపట్టారు. ఈ చెరువు తాము పట్టాలు పొంది ఉన్నామని పనులు చేయడానికి వీల్లేదని ఆంధ్ర ప్రాంతానికి చెందిన సరిహద్దు చింతంపల్లి రైతులు అడ్డు తగలడంతో సత్తుపల్లి ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు ప్రదేశం వద్దకు వెళ్లి పరిశీలించి సత్తుపల్లి పోలీసులకు ఆంధ్ర రైతులపై ఫిర్యాదు చేయడం జరిగింది. సరిహద్దు ప్రాంతాల చెరువు వివాదం గురించి ఎంపీడీవో నాగేశ్వరరావును శుక్రవారంప్రభాతవార్త అడగ్గా ఉపాధి హామీ పనుల కింద చేపట్టిన వెనకుంట చెరువు పనులు విషయం పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన అన్నారు.

# ఏప్రిల్ 15లోగా రాష్ట్ర అవార్డుకు చేనేత కళాకారులు దరఖాస్తు చేసుకోవాలి

*ఖమ్మం, మార్చి 21, ప్రభాత వార్త :* ఏప్రిల్ 15లోగా శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డుకు చేనేత కళాకారులు దరఖాస్తు చేసుకోవాలని చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు యం. విజయ లక్ష్మీ శుక్రవారం తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేనేత కళాకారుల రాష్ట్ర అవార్డునకు ఔత్సాహికుల నుండి దరఖాస్తులు కోరుతుందని, ఈ అవార్డులు చేనేత కళాకారులు, చేనేత డిజైనర్లకు వారి వృత్తిలో నైపుణ్యత, ప్రత్యేకతల ఆధారంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. అవార్డు గ్రహీతలకు 25 వేల రూపాయల నగదు బహుమతి, చేనేత శాలువ, మెమొంటో, మెరిట్ సర్టిఫికెట్ తో సత్కరించనున్నట్లు, 2024, డిసెంబర్ 31 నాటికి చేనేత కళాకారులకు 30 సంవత్సరాల పైబడి వయస్సు, చేనేత రంగ ములో 10 సంవత్సరాలకు తగ్గకుండా అనుభవము, చేనేత డిజైనర్లు 25 సంవత్సరముల పైబడి వయస్సు, చేనేత డిజైన్స్ రంగములో 5 సంవత్సరాలకు తగ్గకుండా అనుభవము కలిగి ఉండాలన్నారు. ఔత్సాహికులు నిర్ణీత దరఖాస్తు ఫారం నింపి 2025, ఏప్రిల్ 15 లోగా సహాయ సంచాలకులు, చేనేత, జౌళిశాఖ, హన్మకొండకార్యాలయంలో

## మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ



*తల్లాడ, మార్చి 21, ప్రభాతవార్త* ఈ నెల 25వ తేదీన మహబూబ్ నగర్లఓ జరిగే టియుసిఐ అనుబంధ సంఘం రాష్ట్ర మూడో మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం తల్లాడ మండలం, పినపాక గ్రామంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఖమ్మం జిల్లా నాయకులు ఎస్కె. లాల్మియా మాట్లాడుతూ ఈ మహాసభలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘ నాయకులు మల్లయ్య, వెంకటేశ్వర్లు, యోహాన్, రఫి, మహమ్మద్, మోదీన్ సాహెబ్, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మట్టా దయానంద్



*తల్లాడ, మార్చి 21, ప్రభాతవార్త* మండల పరిధిలోని పాత పినపాక గ్రామంలో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మట్టా దయానంద్ పాల్గొన్నారు. రంజాన్ పండుగ విశిష్టతను ముస్లిం సోదరులకు దయానంద్ వివరించగా, కమిటి సభ్యులు దయానంద్ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుర్రం శ్రీనుతో పాటు షేక్ నన్నేసాహెబ్, కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, రాయల రాము పాల్గొన్నారు.

## తల్లాడలో పొంగులేటి జన్మదిన వేడుకలు

*తల్లాడ, మార్చి 21, ప్రభాతవార్త* మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు మండల బిజెపి అధ్యక్షుడు చల్లా నాగులు ఇంటి వద్ద అంజనాపురంలోని దేవాలయం వద్ద శుక్రవారం వేర్వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు చోట్ల కేక్లు కట్చేసి, శుభాకాంక్షలు తెలపగా, కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం

**డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సైదులు**



*ఖమ్మం మార్చి 21, ప్రభాత వార్త:* యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం సాధారణ ప్రసవాలు జరిగే అవకాశం చాలా ఎక్కువ అని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సైదులు డాక్టర్ బి.సైదులు అన్నారు. జిల్లా కలెక్టర్ మోఖిక ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సూచనల మేరకు మహిళా ప్రాంగణం మేనేజర్ విజేత ఆధ్వర్యం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న స్టాఫ్ నర్స్ లకు ఒక్కరోజు యోగా ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ బి.సైదులు మాట్లాడుతూ... ప్రతిరోజు మన యొక్క జీవనం యోగ తో ప్రారంభం అయినప్పుడు ఆరోగ్యవంతంగా ఉంటామని ఆరోగ్యమే మహా భాగ్యం కాబట్టి యోగా ద్వారా మన యొక్క జీవన విధానాన్ని పెంపొందించుకుటూ ఆరోగ్యంగా ఉండవచ్చని తెలియజేస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు యోగా ద్వారా జరిగే ప్రయోజనాలు వివరించడం వలన సాధారణ ప్రసవాలు జరిగే శాతం ఎక్కువగా ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ రామారావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్టాఫ్ నర్సులు , డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్ సిబ్బంది, రఘురాం, రవితేజ తదితరులు పాల్గొన్నారు.